# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తి ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక:77 శనివారం 06 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




# కల్యాణమస్తు, షాదీ తోఫా నిధులు విడుదల

**ప్రజా తపన ,విజయవాడ :**

పేదింటి ఆడ పడుచుల పెళ్లి కోసం వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లోకి సీఎం జగన్ నేడు నిధులు విడుదల చేశారు. సీఎం క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా బటన్ నొక్కి మరీ లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. జనవరి – మార్చి త్రైమాసికంలో వివాహాలకు చేసుకున్న 12,132 మంది లబ్ధిదారులకు వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాల కింది రూ. 87.32 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించారు. వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాల కింద పేదింటి ఆడపిల్లలను ఆర్థికంగా ఆదుకుంటున్నామని సీఎం జగన్ తెలిపారు. పదో తరగతి చదవుకున్న వారికే కళ్యాణమస్తు, షాదీ తోఫాలు వర్తిస్తాయని స్పష్టంగా చెప్పామని అన్నారు. దీనివల్ల ఆడ పిల్లలను పదో తరగతి వరకూ చదివించాలన్న తపన ప్రతి పేద కుటుంబంలో కూడా మొదలవుతుందన్నారు. ఆడ పిల్లకు 18 ఏళ్లు ఉండాలి, అబ్బాయికి కచ్చితంగా 21 సంవత్సరాలు ఉండాలన్న నిబంధన పెట్టినట్లు గుర్తు చేశారు. పదో తరగతి అయ్యేసరికి అమ్మాయికి 15 ఏళ్లు నిండుతుందని, ఆతర్వాత వివాహం కోసం మరో మూడేళ్లు ఆగాల్సి వస్తుందిని అన్నారు. అందువల్ల నేరుగా ఇంటర్మీయడిట్‌కు వెళ్లే అవకాశం ఉంటుందని చెప్పుకొచ్చారు. ఎలాగూ ప్రభుత్వం అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన కూడా అందిస్తున్నాం కాబట్టి పిల్లలు డిగ్రీ వరకూ చదువుకునే అవకాం ఉంటుందన్నారు. జగనన్న అమ్మఒడి మొదటి ప్రోత్సాహకంగా నిలిస్తే, రెండో ప్రోత్సాహకంగా జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ఉంటుందని సీఎం జగన్ వివరించారు. అలాగే ఇక మూడో ప్రోత్సాహకంగా కళ్యాణమస్తు, షాదీ తోఫా నిలుస్తుందన్నారు. పేదరికం పోవాలంటే ఒకే ఒక్క మార్గం చదువులు మాత్రమేనని అన్నారు. చదువులు

02

# ఇండియాలో ఇంటర్నెట్ వినియోగదారులు 75 కోట్ల మంది



**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

మొబైల్ ఫోన్ వచ్చాక ప్రజల జీవనశైలి పూర్తిగా మారిపోయింది. ఎక్కడ చూసిన ఫోన్ లేకుండా ఎవరూ ఉండటం లేదు. ముఖ్యంగా ఇంటర్నెట్ వాడకం వీపరీతంగా పెరిగిపోయింది. ఒక్కరోజు కూడా ఇంటర్నెట్ వాడకుండా ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయి. అయితే మనదేశంలో దాదాపు 75 కోట్ల మంది యాక్టివ్ ఇంటర్నెట్ వినియోగదారులు వాడుతున్నారని.. వీళ్లు కనీసం నెలకోసారైన ఇంటర్నేట్‌ను వినియోగిస్తున్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. అయితే 2025 నాటికి ఇంటర్నెట్ వాడే వినియోగదారుల సంఖ్య 90 కోట్లకు చేరుకుంటుందని పేర్కొంది. అలగే ఆ ఏడాదికి

02



# పాకిస్తాన్ కు జైశంకర్ వార్నింగ్

**ప్రజా తపన ,పానాజీ:**

షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్‌సీఓ) సమావేశాల్లో భాగంగా ఈ రోజు గోవా వేదికగా ఎస్‌సిఓ కౌన్సిల్ ఆఫ్ ఫారిన్ మినిస్టర్స్ (సిఎఫ్ఎం) జరిగింది. ఈ సమావేశానికి సభ్యదేశాలు అయిన పాకిస్తాన్, చైనా, రష్యా, తజకిస్తాన్, కిర్గిజ్ స్తాన్, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్ దేశాల విదేశాంగమంత్రులు హాజరయ్యారు. పాకిస్తాన్ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ కూడా సమావేశాలకు హాజరయ్యారు. బిలావల్ ను స్వాగతించిన కొద్ది సేపటికే భారత విదేశాంగ మంత్రి ఎస్

02

# డిజిటల్ చెల్లింపులలో భారత్ రికార్డు

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



డిజిటల్ రూపంలో జరిగిన నగదు లావాదేవీల విషయంలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరుకుంది. ఇండియా డిజిటల్ పేమెంట్స్ వార్షిక నివేదిక ప్రకారం, 2022లో, భారతదేశంలో యూపీఐ, డెబిట్ ఒ క్రెడిట్ కార్డ్‌లు, ప్రీపెయిడ్ ద్వారా మొత్తం రూ. 149.5 లక్షల కోట్ల విలువైన 87.92 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఆ నివేదిక ప్రకారం, కేవలం ద్వారానే 74.05 బిలియన్లకు పైగా లావాదేవీలు జరిగాయి, వాటి విలువ 126 లక్షల కోట్ల రూపాయలు.2022 సంవత్సరం డేటా ప్రకారం, 2021తో పోలిస్తే డిజిటల్ లావాదేవీలు ఏకంగా 91 శాతం పెరిగాయి, వాటి విలువ 76 శాతం పెరిగింది. ఇదే విధంగా రాబోయే సంవత్సరాల్లో కూడా భారతదేశం డిజిటల్ చెల్లింపులలో రికార్డు పెరుగుదలను నమోదు చేస్తుందని అంచనా వేశారు. అయితే, భారతదేశం కంటే ఎక్కువ డిజిటల్ చెల్లింపులు చేసే దేశం ఇంతకుముందు ఒకటి ఉంది.డిజిటల్ చెల్లింపుల విషయంలో చైనా ఒకప్పుడు ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉండేది. 2010లో, చైనా డిజిటల్ చెల్లింపులు ప్రపంచంలోని అన్ని దేశాల కంటే ఎక్కువగా ఉన్నాయి. ఆ ఏడాది డ్రాగన్ కంట్రీ డిజిటల్ లావాదేవీలు 1119 మిలియన్లు. అప్పుడు కేవలం 370 మిలియన్ల లావాదేవీలతో భారతదేశం రెండో స్థానంలో ఉంది. 153 మిలియన్ల డిజిటల్ లావాదేవీలతో అమెరికా మూడో స్థానంలో ఉంది2010 నుంచి భారత్‌లో సీన్ మారిపోయింది. భారతదేశం డిజిటల్ చెల్లింపుల విషయంలో వేగంగా దూసుకుపోతోంది. 2014లో మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ వేగం ఇంకా

02

# ఆర్ -5 జోన్‌పై రైతుల పిటిషన్‌ను తిరస్కరించిన ఏపీ హైకోర్టు

**ప్రజా తపన ,విజయవాడ:**



అమరావతిలో ఆర్-5 జోన్ అంశంపై రైతులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. ఇళ్ల పట్టాల పంపిణీ కోర్టు తీర్పునకు లోబడి ఉండాలన్న న్యాయస్థానం.. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించుకున్నారు. మాస్టర్ ప్లాన్ మార్చడం చట్ట విరుద్ధమని ఇంతకు ముందు అమరావతిపై హైకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం ఆర్ 5 జోన్ ఏర్పాటు చేసి.. రాజధాని అవసరాల కోసమే తాము ఇచ్చిన భూముల్ని ఇతరులకు రాజకీయ కారణాలతో పంచుతున్నారని రైతులు

02

# సీబీఐ కోర్టులో లొంగిపోయిన ఎర్రగంగిరెడ్డి

**ప్రజా తపన ,హైదరాబాద్,**



మంత్రి వైఎస్ వివేకా రెడ్డి హత్య కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ కోర్టులో లొంగిపోయారు. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి కొంతకాలంగా బెయిల్ పై బయట ఉన్నారు. తాజాగా తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో ఆయన సీబీఐ కోర్టులో లొంగిపోయారు. బెయిల్ రద్దు చేసిన హైకోర్టు.. సీబీఐ కోర్టు ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఈ

02

# కల్యాణమస్తు, షాదీ తోఫా నిధులు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ఉంటేనే.. మెరుగైన ఉద్యోగాలు వస్తాయన్నారు. అప్పుడే పేదరికం నుంచి అన్ని కుటుంబాలు బయటకు వస్తాయని చెప్పుకొచ్చారు. ఇవాళ లబ్ధిదారులైన వారిలో దాదాపు 6వేల జంటలు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన అందుకుంటున్నాయని గుర్తు చేశారు. ఇంతకు ముందు ప్రభుత్వం ఎన్నికల కోసం చేశామంటే.. చేశాం అన్నట్టుగా చేసిందని ఆరోపించారు. మొత్తం లక్షా 7 వేల 709 మంది జంటలకు డబ్బులు ఎగరగొట్టిందన్నారు.దాదాపు రూ.70 కోట్లు పేద ప్రజలను ఇవ్వకుండా చేతులు దులుపేసుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చేది తక్కువే అయినా.. డబ్బులు ఎగరగొట్టదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీసీ సోదరులకు మంచి జరగాలని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఎస్సీలకు గతంలో 40 వేలు ఇస్తామని చెప్పి.. ఇవ్వలేదన్నారు. వైసీపీ సర్కారు ఎస్సీలకు లక్ష రూపాయలు అందిస్తున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్టీలకు గతంలో రూ. 50వేల రూపాయలు ఇస్తామని చెప్పారని.. ఈ డబ్బుకూడా ఇవ్వలేదని విమర్శించారు. కానీ జగన్ సర్కారు దానిని లక్ష రూపాయలకు పెంచిదని అన్నారు. బీసీలకు గతంలో రూ.35వేలు రూపాయలు ఇస్తామని చెప్పి ఎగ్గొట్టారని.. వైసీపీ సర్కారు రూ.50వేలకు పెంచిందని గుర్తు చేశారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకైతే లక్షన్నర వరకూ పెంచామన్నారు. ఇలా ప్రతి కేటగిరీలో కూడా ఇచ్చే డబ్బును పెంచామని చెప్పారు.

# ఇండియాలో ఇంటర్నెట్ వినియోగదారులు 75 కోట్ల మంది

(మొదటిపేజీ తరువాయి)

ఇంటర్నెట్ యూజర్లు 56 శాతం గ్రామీణ ప్రాంతాలకే చెందినవారు ఉంటారని తెలిపింది. ఈ నివేదిక ప్రకారం 2022లో ఇంటర్నేట్ వాడేవారిలో 39 కోట్లకు పైగా గ్రామీణ ప్రాంతానికి చెందినవారు కాగా.. 36 కోట్ల మంది పట్టణ ప్రాంతానికి చెందినట్లు పేర్కొంది. మరో విషయం ఏంటంటే ఇంటర్నేట్ వినియోగించేవారిలో 54 శాతం పురుషులు ఉండడం కొనసాగుతుండగా.. 2022లో మాత్రం 57 శాతం మహిళలే ఉన్నట్లు తేలింది. 2025 నాటికి 65 శాతం మంది మహిళలే ఇంటర్నెట్‌ను ఎక్కువగా వినియోగిస్తారని పేర్కొంది.

# పాకిస్తాన్ కు జై శంకర్ వార్నింగ్

(మొదటిపేజీ తరువాయి)

జైశంకర్ ఉగ్రవాదంపై స్ట్రాంగ్ మెసేజ్ ఇచ్చారు.ప్రపంచం కోవిడ్, దాని పర్యవసనాలను ఎదుర్కోవడంలో నిమగ్నమై ఉందని, మరో వైపు ఉగ్రవాద ముప్పు నిరాటంకంగా కొనసాగుతుందని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదం దేశాల భద్రతాప్రయోజనాలకు హాని కలిగిస్తోందని అన్నారు. ఉగ్రవాదానికి ఎలాంటి సపోర్ట్ ఉండవద్దని సభ్యదేశాలను ఉద్దేశిస్తూ. .ముఖ్యంగా భారత్ లోకి సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్తాన్, దానికి వంతపాడుతున్న చైనాలను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానికి ఆర్థిక సహాయాన్ని నిలిపేయాలని పిలుపునిచ్చారు. తాలిబాన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌లో పరిస్థితులు మా దృష్టిలో ఉన్నాయని జైశంకర్ పేర్కొన్నాడు, ఆఫ్ఘన్ ప్రజల సంక్షేమం వైపు మళ్లించాలని అన్నారు.కోవిడ్-19 మహమ్మారి, రాజకీయ పరిస్థితుల కారణంగా ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ప్రపంచంలో సప్లై చైన్ దెబ్బతిన్నదని, ఇంధనం, ఆహారం, ఎరువులపై తీవ్ర ప్రభావం పడిందని జైశంకర్ అన్నారు. ఈ సవాళ్లను ఎస్‌సిఓ సభ్యదేశాలు సమిష్టిగా పరిష్కరించడానికి ఒక అవకాశం ఏర్పడిందని అన్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతానికి పైగా ఎస్ సీ ఓ సభ్యదేశాల్లోనే ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు.

# డిజిటల్ చెల్లింపులలో భారత్ రికార్డు

(మొదటిపేజీ తరువాయి)

పెరిగింది. చైనా గ్రాఫ్ క్షీణించడంతో, 2023 నాటికి, భారతదేశం డిజిటల్ చెల్లింపుల లావాదేవీల పరంగా 61 వేల మిలియన్ల స్థాయిని దాటింది. ఇప్పుడు చైనా డిజిటల్ లావాదేవీల పరిమాణం 22 వేల మిలియన్లకు పైన ఉంది. కేవలం 4,761 మిలియన్ల డిజిటల్ లావాదేవీలతో అమెరికా ఇప్పటికీ మూడో స్థానంలోనే ఉంది.2022 సంవత్సరంలో అత్యధిక డిజిటల్ లావాదేవీలు జరిగిన భారతీయ నగరాల జాబితాలో బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. 2022లో, ఆ నగరంలో రూ. 6,500 కోట్ల విలువైన 29 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. రెండో స్థానంలో దేశ రాజకీయ రాజధాని ఢిల్లీ ఉంది. ఆ నగరంలో రూ. 5,000 కోట్ల విలువైన 19.6 మిలియన్ లావాదేవీలు జరిగాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో మూడో స్థానంలో ఉంది. ఆ నగరంలో రూ. 4,950 కోట్ల విలువైన 18.7 మిలియన్ లావాదేవీలు జరిగాయి.ఇటీవల, దేశవ్యాప్తంగా చేపట్టిన పాన్-ఇండియా డిజిటల్ పేమెంట్స్ సర్వేలో (90,000 మంది పాల్గొన్నారు) 42 శాతం మంది డిజిటల్ చెల్లింపులు చేస్తున్నట్లు ఆర్‌బీఐ వివరించింది. 2017 జనవరిలో 45 లక్షల జఖఎ లావాదేవీలు జరగ్గా, 2023 జనవరిలో ఈ సంఖ్య 804 కోట్లకు పెరిగిందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. ఇదే కాలంలో యూపీఐ లావాదేవీల విలువ రూ. 1,700 కోట్ల నుంచి రూ. 12.98 లక్షల కోట్లకు పెరిగింది.

# ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు జైలు శిక్ష

**అమరావతి:**

ఇక వివిధ అంశాల్లో సీనియర్ ఐఏఎస్ అధికారులు ఐపీఎస్ అధికారులు క్షేత్ర స్థాయి అధికారులు నిబంధనలను ఉల్లంఘించడం హైకోర్టు ఆదేశాల అమల్లో నిర్లక్ష్యం చేయడం రివాజుగా మారిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో తమ ఆదేశాలను ధిక్కరించిన అధికారులపై ఏపీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అందుకుగానూ ఏకంగా ఐదుగురు అధికారులకు నెల రోజులపాటు జైలు శిక్ష విధించింది. ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుతోపాటు మరో ముగ్గురికి నెల రోజులు జైలు శిక్ష జరిమానా విధిస్తూ హైకోర్టు తాజాగా తీర్పు వెల్లడించింది.ఏపీఎస్ ఆర్టీసీలో ఫీల్డ్ మెన్లగా పనిచేస్తున్నవారిని క్రమబద్ధీ కరించాలని గతంలో హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆర్టీసీలో ఫీల్డ్ మెన్గా పనిచేస్తున్న చిత్తూరుకు చెందిన బి.సురేంద్ర మరో ముగ్గురు తమ సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న హైకోర్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వారి జీతాలకు 7% వడ్డీ కలిపి చెల్లించాలంటూ 2022 ఆగస్టులో ఆదేశించింది.అయితే అధికారులు హైకోర్టు ఆదేశాలను పట్టించుకోలేదు. దీంతో అధికారులపై ఫీల్డ్ మెన్లు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై హైకోర్టు తాజాగా విచారణ చేపట్టింది.తమ ఆదేశాల అమలులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిన ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుతోపాటు మరో ముగ్గురు అధికారులపై హైకోర్టు మండిపడింది. వారికి నెల రోజులు జైలు శిక్ష విధించడంతోపాటు రూ.1000 జరిమానా విధించింది. అంతేకాకుండా మే16వ తేదీలోపు రిజిస్ట్రార్ జనరల్ వద్ద వారు లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. వీరిని వెంటనే జైలుకు పంపాలని ఆదేశించింది.కాగా ఆంధ్రప్రదేశ్ లో చట్టాలు నిబంధనల ఉల్లంఘన తమ ఆదేశాలను అతిక్రమించడం వంటివాటిపై ఇప్పటికే ఏపీ హైకోర్టు పలుమార్లు ఉన్నతాధికారులను తన వద్దకే పిలిపించుకుని చీవాట్లు పెట్టింది. గతంలో డీజీపీగా ఉన్న గౌతం సవాంగ్ ను కూడా కోర్టుకు పిలిపించి ఆయనతో చట్టం నిబంధనలను చదివించింది.

# ఆర్ -5 జోన్‌పై రైతుల పిటిషన్‌ను తిరస్కరించిన ఏపీ హైకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపిస్తున్నారు. అమరావతిలో గత ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌లో కీలక నిర్మాణాలు ప్రతిపాదించిన చోట విజయవాడ, గుంటూరు నగరాలకు చెందిన పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసింది. ఇందు కోసం సీఆర్‌డీఏ చట్ట సవరణ చేసింది ప్రభుత్ం. తుళ్లూరు మండలంలోని మందడం, ఐనవోలు, మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం, నిడమర్రు, కురగల్లు గ్రామాల పరిధిలో 1134 ఎకరాల మేర పేదల ఇళ్ల కోసం జోనింగ్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఎంపిక చేసిన భూముల ప్రాంతాన్ని ఆర్-5 జోన్‌గా పేర్కొంటూ గెజిట్? నోటిఫికేషన్? జారీ చేసింది. ఆర్-5 జోన్‌పై అభ్యంతరాలు, సూచనలు, సలహాలు స్వీకరించటానికి 15 రోజుల గడువు ఇవ్వగా.. దీనిపై రైతులు హైకోర్టుకు వెళ్లారు. ఇప్పుడు రైతుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేయడంతో ఆర్-5 జోన్‌తో రాజధాని భూములను ఇతరులకు కేటాయించేందుకు ప్రభుత్వానికి మార్గం సుగమం అయినట్లయింది. రాజధాని నిర్మాణం కోసం తీసుకున్న భూముల విషయంలో రైతులకు ఇచ్చిన హామీలకు, చేసుకున్న ఒప్పందాలకు భిన్నంగా వెళ్లటం తగదని, ఈ రకమైన చర్యలు చెల్లవని గతంలో హైకోర్టు అమరావతిపై ఇచ్చిన తీర్పులో పేర్కొంది. కోర్టు తీర్పును ప్రభుత్వం ఉల్లంఘిస్తోంది.. చట్టాల్లో మార్పు చేసిందని రైతులు హైకోర్టులో వాదించినా ప్రయోజనం లేకపోయింది. మే 9వతేదీన సుప్రీంకోర్టులో అమరావతి అంశంపై విచారణ జరగనుంది. మే 9న జరిగే విచారణ కేవలం చనిపోయిన ప్రతివాదుల స్థానంలో వారి వారసులను చేర్చడం మాత్రమే జరుగుతుందని న్యాయవాదులు చెబుతున్నారు. ఆర్ 5 జోన్ అంశంపై కూడా రైతులు సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. నిజానికి గతంలోనే రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. కానీ హైకోర్టు పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పుడు హైకోర్టు రైతుల పిటిషన్ తిరస్కరించడంతో వారు సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉంది.

# సీబీఐ కోర్టులో లొంగిపోయిన ఎర్రగంగిరెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

క్రమంలోనే గంగిరెడ్డి లొంగిపోయారు. గంగిరెడ్డికి న్యాయస్థానం జూన్ 2 వరకు రిమాండ్ విధించింది.వైఎస్ వివేకా హత్య కేసు అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృంగం 2019 మార్చి 28వ తేదీన గంగిరెడ్డిని అరెస్ట్ చేసింది. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే నిర్దిష్ట వ్యవధిలో ఛార్జిషీట్ దాఖలు చేయడంలో సిట్ విఫలం అయింది. గంగిరెడ్డికి పులివెందులలోని స్థానిక కోర్టు 2019 జూన్ 27వ తేదీన డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. అయితే ఆ తర్వాత ఈ కేసు సీబీఐ చేతికి వెళ్లింది. సీబీఐ విచారణ చేపట్టి చార్జిషీట్ దాఖలు చేసి.. ఈ కేసులో ఎర్ర గంగిరెడ్డిని ఏ1గా పేర్కొంది. ఆయన బెయిల్ ను రద్దు చేయాలని కోర్టును ఆశ్రయించింది. అయితే సీబీఐ పిటిషన్ కోర్టు కొట్టి వేసింది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా దిగువ కోర్టు నిర్ణయాన్ని సమర్థించింది. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సీబీఐ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. గతేడాది నవంబర్ లో ఆ హత్య కేసు విచారణను సుప్రీంకోర్టు ఏపీ నుంచి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేసింది. దీంతో గంగిరెడ్డి బెయిల్ రద్దు కోసం సీబీఐ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఎర్ర గంగిరెడ్డి సాక్షులను బెదిరిస్తూ, విచారణకు ఆటంకం కల్గిస్తున్నారని సీబీఐ ఆరోపించింది. మరోవైపు గంగిరెడ్డి బెయిల్ రద్దుకు సంబంధించి సీబీఐ వద్ద సాక్ష్యాధారాలు లేవని ఆయన తరఫు లాయర్ పేర్కొన్నారు. అయితే ఇరువైపుల వాదనల అనంతరం.. సీబీఐ వాదనలతో ఏకీభవించిన తెలంగాణ హైకోర్టు గంగిరెడ్డి బెయిల్ ను రద్దు చేసింది. మే 5వ తేదీలోగా ఎర్ర గంగిరెడ్డి సీబఐ కోర్టులో లొంగిపోవాలని అలా కాని పక్షంలో ఆయనను సీబీఐ అరెస్ట్ చేసేందుకు అనుమతించింది. ఈ క్రమంలోనే నేడు నాంపల్లిలో నేడు నాంపల్లిలోలని సీబీఐ కోర్టుకు వచ్చిన ఎర్ర గంగిరెడ్డి న్యాయవాదుల సమక్షంలో న్యాయమూర్తి ఎదుట లొంగిపోయారు. ఎర్ర గంగిరెడ్డి సొంతూరు కడప జిల్లా తొండూరు మండలం తేలూరు. గత 30 ఏళ్ళుగా వివేకానందరెడ్డి, వైఎస్ కుటుంబంతో అతనికి సన్నిహిత సంబంధాలున్నాయి. ముఖ్యంగా వైఎస్ వివేకాకు ఆయన ప్రాణమిత్రుడు లాంటి వారు. వివేకాతో పాటే ఎప్పుడూ కనిపించేవారు. ఎర్ర గంగిరెడ్డి అవివాహితుడు. నూనె వ్యాపారంతో జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. అంచెలంచెలుగా ఎదిగారు. ఈ క్రమంలో వివేకాతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. రాజకీయంగానూ ఎదుగుదల ప్రారంభమైంది. ఇప్పటికి కూడా వివేక తనకు దేవుడని ఆయన చెబుతుంటారు. ఆయనను హత్య చేయాల్సిన అవసరం కానీ.. హత్య చేయించడానికి ప్లాన్ చేయాల్సిన అవసరం కానీ లేదని చెబుతున్నారు. రంగయ్యతో అసలు పరిచయమే లేదని.. వాచ్‌మెన్‌గా చూశాను తప్ప.. ఎప్పుడూ మాట్లాడలేదని వివిధ ఛానల్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో స్పష్టం చేస్తున్నారు.

# సజ్జల వ్యాఖ్యలు కరెక్ట్ కాదు

**విజయవాడ :**

బొత్స సత్యనారాయణ రాజకీయాల్లో అత్యంత సీనియర్. దిగువ స్థాయి నుంచి ఎదిగారు. వైఎస్ఆర్‌సీపీలో కూడా ఆయన సీనియర్ మంత్రిగా ఉన్నారు. ఇప్పుడు ఆయన ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణఆరెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ కామెంట్స్ కూడా చంద్రబాబును ఉద్దేశించి చేసినవి కావడంతో వైఎస్ఆర్‌సీపీలో చర్చ జరుగుతోంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు కూడా త్వరలో అరెస్ట్ అవుతారని సజ్జల రామకృష్ణారెడ్డి మూడు రోజుల కిందట వ్యాఖ్యానించారు. వీటిపై రాజకీయ దుమారం రేగింది. రోజా, జోగి రమేష్ సహా చాలా మంది మంత్రులు అదే ప్రకటనలు చేస్తున్నారు. కానీ బొత్స సత్యనారాయణకు మాత్రం అలా అనడం నచ్చలేదు. సజ్జల తరహాలో తానైతే కామెంట్స్ చేయనని స్పష్టం చేశారు. పూర్తి ఆధారాలు ఉంటే ఎవరికయినా చట్టం వర్తిస్తుందని ..ఎవ్వరూ చట్టానికి అతీతలుగా ఉండే పరిస్థితి లేదన్నారు. అలాంటిది చంద్రబాబు అయినా వేరెవరయినా సరే ఇదే వర్తిస్తుందన్నారు. అయితే పొలిటికల్ గా కీ రోల్స్ లో ఉన్న వారు ఇలాంటి కామెంట్స్ చేస్తే రాజకీయంగా అది అవతల వ్యక్తులకు ప్లస్ అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉంటాయిని బొత్స విశ్లేషించారు. ఇంత



చిన్న లాజిక్ ను సజ్జల ఎలా మిస్ అయ్యారో తనకు అర్థం కావటం లేదని బొత్స అసహనం వ్యక్తం చేశారు. అందులోనూ చంద్రబాబు లాంటి వ్యక్తిని అరెస్ట్ చేస్తామని, రాజకీయంగా అధికారంలో ఉన్న నేతలు ప్రకటిస్తే, దాన్ని తన అవసరానికి వినియోగించుకొని సానుభూతి ని క్రియేట్ చేసుకోవటంలో చంద్రబాబు సిద్ధహస్తుడని బొత్స అభిప్రాయం. సజ్జల వ్యాఖ్యల వల్ల అలాంటి పరిస్దితులను మనమే క్రియేట్ చేసి పెట్టిన వారమవుతామని ఆయన వ్యాఖ్యానించారు. విచారణ చేసిన అధికారులు తమ దర్యాప్తులో లభించిన ఆధారాల ప్రకారం చట్ట ప్రకారం వ్యవహరిస్తారు కాబట్టి చట్టం తన పని తాను చేసుకుంటుందని ఈ విషయాలను మనం గుర్తించాలని మీడియా చిట్ చాట్ లో అన్నారు. అనవసరంగా ఎదుటి వారికి అవకాశాలను మనమే క్రియేట్ చేసి చేతుల్లో పెట్టే పద్దతి తనది కాదని సజ్జల అలా ఎందుకు మాట్లాడారో కాని తానయితే అలాంటి మాటలు చెప్పనంటూ బొత్స స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో అత్యంత కీలకమయిన పాత్ర పోషిస్తున్న సజ్జల రామ కృష్ణా రెడ్డి చంద్రబాబును అరెస్ట్ చేస్తామంటూ మాట్లాడటం రాజకీయవర్గాల్లో చర్చ మెదలయ్యింది.ఇక తెలుగు దేశం నేతల తీరు సరే..సరే...సజ్జల కామెంట్స్ పై ప్రతిపక్ష నేతలు కౌంటర్లు కూడ ఇచ్చారు.ఇది రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది.మాజీ ముఖ్యమంత్రి స్దాయిలో ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేయటం వెనుక రాజకీయ కుట్రలే అంటూ ప్రధాన ప్రతిపక్షం తెలుగు దేశం ఫైర్ అయ్యింది.రాజకీయంగా ఎదుర్కొలేకనే ఇలాంటివి చేస్తున్నారంటూ తెలుగు దేశం నాయకులు మండిపడ్డారు.అవసరం అయితే న్యాయ పోరాటం చేస్తామంటూ కూడ కౌంటర్లు ఇచ్చారు

# అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్న సీఎం జగన్

**నాలుగేళ్ల పాటు నిద్రపోయి ఎన్నికల ముందు**

**కళ్యాణమస్తు అంటూ డ్రామాకు తెర**

**టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**

**అమరావతి :**

సీఎం జగన్ ప్రజలకు సేవ చేయకుండా అబద్దాలతో మోసం చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మ్యానిపెస్టోలో ప్రకటించిన 100 పథకాలు జగన్ ఎగ్గొట్టారని విమర్శించారు. నాలుగేళ్ల పాటు నిద్రపోయి ఎన్నికల ముందు కళ్యాణమస్తు అంటూ డ్రామాకు తెరతీశారన్నారు. నాడు లోటు బడ్జెట్‌లో కూడా పెళ్లికానుక కింద రూ.307 కోట్లు ఖర్చు చేసిన ఘనత టీడీపీదే అని చెప్పుకొచ్చారు. టీడీపీ హయాంలో రేషన్ కార్డే ప్రామాణికంగా పెళ్లిపీటల మీదే వధూవరులకు పెళ్లికానుక అందజేశామన్నారు. జగన్ రెడ్డి కఠిన




నిభందనలు పెట్టి లబ్దిదారుల సంఖ్యను తగ్గిస్తున్నారని అన్నారు. రూ.10 వేలకు మించి ఆదాయం ఉన్నా, 300 యూనిట్లు విద్యుత్ వాడినా పథకానికి అనర్హులంట అంటూ మండిపడ్డారు. ఏపీకి చెందనివారైత పెళ్లికానుక ఇవ్వరా? పక్క రాష్ట్రాల వారిని పెళ్లి చేసుకోకూడదా? అని టీడీపీ నేత ప్రశ్నించారు.విలీనం పేరుతో 15 వేల పాఠశాలలను మూసేసిన జగన్.. 10 తరగతి పాసైతేనే పెళ్లికానుక ఇస్తామనటం సిగ్గుచేటని అన్నారు. పెళ్లికానుక పెండింగ్ నిధులన్నీ విడుదల చేస్తామని 2019 జోవో 105 ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు ఒక్కరికీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తర్వాత ఫిబ్రవరిలో 4500 మందికి పెళ్లికానుక ఇస్తున్నట్టు సీఎం బటన్ నొక్కారని.. ఇప్పటికీ ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ బటన్ నొక్కి డబ్బులిస్తున్నామంటూ మరో నాటకం ఆడుతున్నారన్నారు. కళ్యాణ మిత్రలకు వేతనాలు రూ. 43 కోట్లు బకాయిలున్నాయని తెలిపారు. సాక్షి పత్రికకు ప్రకటనల పేరుతో ప్రజాధనం దోచిపెట్టడం తప్ప నాలుగేళ్లలో ఒక్కరికైనా పెళ్లికానుక కింద ఒక్క రూపాయైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. టీడీపీ సన్ రైజ్ పార్టీ అయితే వైసీపీ గుడ్లగూబల పార్టీ అని అన్నారు. చంద్రబాబు సూర్యుడు లాంటి వారని.. ఆయన వెలుగును వైసీపీ నేతలు చూడలేరన్నారు. అందుకే చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేస్తున్నారంటూ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ప్రజాతపన
prajathapana.com

# చిక్కుల్లో రాపాక...

**కాకినాడ :**



జనసేన తరఫున గెలిచి వైసీపీ అనుబంధంగా పనిచేస్తున్న ఏకైక ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ పై అనర్హతా ముప్పు పొంచి ఉంది. తాను దొంగ ఓట్లతో గెలిచానని బహిరంగంగా ప్రకటించుకున్న వీడియో వైరల్ అయింది. ఈ వీడియోపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కలెక్టర్ ను ఆదేశించారు. రాపాక వరప్రసాద్‌పై రాజోలుకు చెందిన ఎనుముల వెంకటపతిరాజు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అంతర్వేది దేవస్థానం గ్రామంలో ఈ ఏడాది మార్చి 24న రాపాక ఎన్నికల అక్రమాలను అంగీకరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను ఎన్నికల్లో గెలిచేందుకు భారీగా దొంగ ఓట్లు వేశారని పేర్కొన్న ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి . ఆ వీడియో ఆధారం తన వద్దకు వచ్చినందున ఈ ఫిర్యాదుపై సమగ్ర రిపోర్టు ఇవ్వాలని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌కు ఎన్నికల కమిషనర్ ఆదేశించారు. వారం రోజుల్లోగా దీనిపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు రాసిన లేఖలో ఉంది. అయితే.. ఇప్పుడీ వ్యవహారంలో రాపాక ఏం చేయబోతున్నారనే దానిపై ఆయన అభిమానులు, అనుచరుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏపీలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాపాకను టీడీపీ ఉండి ఎమ్మెల్యే రామరాజు కొనబోయారని ఎమ్మెల్యేనే చెప్పడంతో పెద్ద రచ్చే జరిగింది. సరిగ్గా ఇదే టైమ్‌లోనే రాపాక నోటి నుంచి దొంగ ఓట్ల వ్యవహారం బయటికొచ్చింది. దీంతో ఈ రెండూ ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. తాను గెలవడానికి దొంగ ఓట్లే కారణంమని ఒప్పుకున్నారు. వరప్రసాద్‌కు తన సొంత గ్రామం చింతలమోరిలో అభిమానుల ఆత్మీయ సమావేశంలో రాపాక గుట్టు విప్పారు. అభిమానులు, స్నేహితులను చూసిన రాపాక... తన మనసులోని మాటను బయటపెట్టారు. 'చింతలమోరిలో మా ఇంటి దగ్గర బూత్‌లో కాపుల ఓట్లు ఉండవు. అన్నీ ఎస్సీల ఓట్లే ఉంటాయి. ఎవరో ఎవరికీ తెలిదు. సుభాష్‌తో పాటు వీళ్లంతా జట్టుగా వచ్చి ఒక్కక్కరు దొంగ ఓట్లు వేసి వెళ్లిపోయేవాళ్లు. పదిహేను, ఇరవై మంది వచ్చేవాళ్లు, ఒక్కొక్కరు పదేసి ఓట్లు వేసేవాళ్లు. ఏకంగా ఈ ఓట్ల వల్ల 800 ఓట్ల వందల మెజార్టీ వచ్చింది' అని రాపాక తన గెలుపు రహస్యాన్ని బట్టబయలు చేశారు. ఇప్పుడు జిల్లా కలెక్టర్ అసలేం జరిగింది..? రాపాక మాటల్లో నిజమెంత..? ఇలా అన్ని విషయాలను నిశితంగా పరిశీలించి ఎన్నికల కమిషన్‌కు నివేదిక అందజేయాల్సి ఉంది. ఈ నివేదికను బట్టి రాపాకపై ఈసీ చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది. నివేదిక ఎలా ఉంటుందో..? అన్నదానిపై తదుపరి చర్యలు ఉండొచ్చు.

# త్వరలోనే అంతా చెప్పేస్తా

## వైసీపీలో పెను ప్రకంపనలు రేపుతున్న కోటంరెడ్డి కామెంట్స్..

**విజయవాడ :**



వైసీపీ నుంచి సస్పెండ్ చేయబడిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మీడియా ముందుకొస్తే చాలు.. ఆయన ఏం సంచలన విషయాలు బయటపెడతారో అని అధికార పార్టీలో ఒక్కటే టెన్షన్. పార్టీ నుంచి తొలగించక ముందు, ఆ తర్వాత కోటంరెడ్డి మీడియా ముందుకొచ్చిన ప్రతీసారి అధికార పార్టీపై చేసిన కామెంట్స్ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమే అయ్యాయి. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యల కోసం పోరాడిన ఆయన.. ఇప్పుడు నెల్లూరు నుంచి రాజమండ్రికి వెళ్లారు. ఇటీవల టీడీపీ మహిళా ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ భర్త వాసు, మామ అప్పారావులను ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న కోటంరెడ్డి.. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మద్దతుగా నిలిచారు. ఇంతవరకూ అంతా ఓకే కానీ రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే చేసిన కామెంట్స్ ఇప్పుడు వైసీపీలో పెను ప్రకంపనలు రేపుతున్నాయి. ఇంతకీ ఆయన ఏమన్నారు..? ఏ పార్టీలో చేరబోతున్నారు..? ఎప్పుడు చేరబోతున్నారు..? అనే విషయాలు ఈ కథనంలో చూద్దాం..

ఆదిరెడ్డి అప్పారావు, వాసును అరెస్టు చేయడాన్ని కోటంరెడ్డి తీవ్రంగా ఖండించారు. వైసీపీ.. అక్రమ కేసులు బనాయించి రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపడుతోందని మండిపడ్డారు. 'ప్రజలకు మేలు చేయాలే గానీ కేవలం కక్ష సాధింపు చర్యలు సరికావు. దుష్ట సంప్రదాయాలు మంచిది కానే కాదు. ఆదిరెడ్డి ఏ తప్పు చేయకున్నా కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారు. ఇవి ప్రభుత్వాలు కొనసాగిస్తే ప్రజాస్వామ్యంలో సరికాదు. అధికారం చేతిలో ఉంది కాబట్టి వేధిస్తానంటే ఎలా..?. రాజ్యాధికారం ఒకరికే శాశ్వతం కాదు. రాష్ట్రానికి రాజధాని ఒక్కటే ఉండాలి. మధ్యలో ఉండే ప్రాంతం అమరావతి. రాజధానిపై చంద్రబాబు ఒక్కరే నిర్ణయం తీసుకోలేదు. అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయం ఇది. జగన్ కూడా అమరావతిని అసెంబ్లీలో ఆమోదించారు. ఆ రోజున జగన్ ఎందుకు వ్యతిరేకించలేదు..?. అందరం అమరావతి రాజధాని అని వైసీపీ ఎన్నికలలో చెప్పినమాటను మరోసారి నేను గుర్తు చేస్తున్నా. మూడు రాజధానులు రాష్ట్రానికి సరికాదు.. అక్కర్లేదు. అమరావతి రైతులు ప్రభుత్వాన్ని చూసి భూములిచ్చారు. ఈ రోజు నేను ఒక స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉన్నాను. ఇష్టారాజ్యంగా పాలన చేస్తే అధికారులూ ఇబ్బంది పడతారు.. ఇది సభ్యసమాజం హర్షించదు' అని లాజిక్‌లు వెతికి మరీ వైసీపీపై కోటంరెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

### ఈ కామెంట్స్‌తో వైసీపీ షేక్..!

ఆదిరెడ్డి భవానీ కుటుంబ సభ్యులను పరామర్శించిన తర్వాత 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'తో కోటంరెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'టీడీపీ, జనసేనలు టికెట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపితే వైసీపీ నుంచి 60-70 మంది ఎమ్మెల్యేలు బయటకొస్తారు. జగన్ కక్షసాధింపు చర్యలన్నింటినీ ప్రజలు గ్రహిస్తున్నారు. 2024 ఎన్నికల్లో ప్రజా సునామీ రాబోతోంది. పట్టభద్రులు ఇచ్చిన తీర్పునే ప్రజలూ ఇస్తారు. రాజమండ్రిలో చంద్రబాబు జైలు పర్యటనకు అడ్డంకులు సృష్టించటం దుర్మార్గం' అని కోటంరెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. శ్రీధర్ రెడ్డి కామెంట్స్ ఇప్పుడు అటు వైసీపీలో.. ఇటు మీడియా, సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. ఇంతకీ ఆ 60-70 మంది ఎమ్మెల్యేలు ఎవరు..? ఇందులో నిజానిజాలెంత..? ఆయన ఏదో మాట్లాడాలని అలా కామెంట్స్ చేశారా.. లేకుంటే నిజమే చెబుతున్నారా..? అని తెలుసుకునే పనిలోవైసీపీ పెద్దలు, ఐ ప్యాక్ టీమ్ ఉన్నారట.

### పార్టీలో చేరికపై..!

ప్రస్తుతానికి తాను వైసీపీకి దూరంగా ఉన్నానని.. పలు పార్టీలు నుంచి ఆహ్వానాలు వచ్చినా ఆసక్తిగానే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటికైతే ఏ పార్టీలో చేరలేదని.. టీడీపీలో ఎప్పుడు చేరతాననే విషయంపై త్వరలోనే క్లారిటీ ఇస్తానన్నారు. కాగా అంతకుముందు టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని కోటంరెడ్డి కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఇద్దరూ సుమారు అరగంటకు పైగా చర్చించుకున్నారు. రాజమండ్రిలో ఏ ఇద్దరు చూసినా ఈ భేటీపైనే చర్చించుకుంటున్నారు. మొత్తానికి చూస్తే.. ఇవాళ ఏపీ రాజకీయాల్లో కోటంరెడ్డి హాట్ టాపిక్ అయ్యారు. ఆయన మాట్లాడిన మాటలు వైసీపీని షేక్ చేస్తున్నాయని విశ్వసనీయవర్గాల సమాచారం. కోటంరెడ్డి ఇన్ని కామెంట్స్ చేసినా వైసీపీ నుంచి ఇంతవరకూ కౌంటర్ రాకపోవడం చూస్తుంటే ఆయన మాటల్లో నిజముందో లేదో అర్థం చేసుకోవచ్చని ప్రతిపక్ష పార్టీల నేతలు చెబుతున్నారు. కోటంరెడ్డి మాటల్లో నిజానిజాలెంతో తెలియాలంటే మరికొన్ని వేచి చూడాల్సిందే మరి.

# పనస కాయలకు మంచి డిమాండ్

**శ్రీకాకుళం :**

ఉద్దానం పంటను ఉత్తరాది వాళ్లు మెచ్చారు. ఇక్కడి పనసకు కాయలను ఆ రాష్ట్రాల వారు లొట్టలేసుకుని తింటున్నారు. దీంతో ఇక్కడి పనస డిమాండ్ పెరుగుతోంది. రుచి పరంగా అద్భుతంగా ఉండడంతో పాటు రంజాన్ సీజన్ కావడంతో ఉత్తరప్రదేశ్, బిహార్, తదితర రాష్ట్రాలు ఉద్దానం ప్రాంతం నుంచి పనస కాయలు, పండ్లను దిగమతి చేసుకుంటున్నాయి. మరోవైపు కాశీబుగ్గ కేంద్రంగా బరంపురం, గుజరాత్, కోల్‌కతా, కటక్ తదితర ప్రాంతాలకు కూడా పనస ఎగుమతి అవుతోంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ, పూండి, హరిపురం, కవిటి, ఇచ్ఛాపురం, మందస, కంచిలి, సోంపేట కేంద్రాల నుంచి వివిధ రాష్ట్రాలకు పనస ఎగుమతులు ఊపందుకున్నాయి. గడచిన రెండు నెలల్లో రోజుకు సగటున 44 టన్నుల చొప్పున ఇప్పటివరకు 2,640 టన్నుల పనస కాయలు ఎగుమతి అయ్యాయి. మార్చి నెలాఖరు నుంచి మే వరకు పనస ఎగుమతులు కొనసాగుతాయి. తిత్లీ తుపానుకు దెబ్బతిన్న పనస చెట్లన్నీ ఈ ఏడాది జీవం పోసుకుని విరగకాస్తున్నాయి. ఉద్దాన ప్రాంతంలోని ఏడు మండలాల్లో పనస అంతర పంటగా సాగవుతోంది. ఇబ్బడిముబ్బడిగా దిగుబడులు రావడంతో ప్రస్తుతం కేజీ పనస కాయ కేవలం రూ.13 చొప్పున మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఈ ధర గతంలో కేజీ రూ.20 వరకు ఉండేది. ఉద్యాన శాఖాధికారులు పనస, మునగ తదితర పంటలకూ ప్రభుత్వ పరంగా ధరలు నిర్ణయిస్తే మేలు జరుగుతుందని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముక్కల బిర్యానీ, పనస పొట్టు కూర, పనస పండు హల్వా, పనస పొట్టు పకోడి, పనస గింజల కూర, పనస ముక్కల గూనచారు, పనస చిల్లీ, పనస కాయ కుర్మా, పనసకాయ ఇడ్లీ, పొంగనాలు, పనస నిల్వ పచ్చడి, పనస బూరెలు.

# యువ సంఘర్షణ సభకు రానున్న ప్రియాంక గాంధీ

## టీపీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్**

ఈ నెల 8న సరూర్ నగర్ లో సాయంత్రం 3 గంటలకు యువ సంఘర్షణ సభ నిర్వహిస్తున్నామని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రియాంక గాంధీ ఈ సభలో పాల్గొని హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ప్రకటిస్తారు. వరంగల్ రైతు సంఘర్షణ సభలో రైతు డిక్లరేషన్ రాహుల్ ప్రకటించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. తెలంగాణలో 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రభుత్వం ఆర్భాటపు ప్రకటనలు చేసింది. చివరకు టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాలు సంతలో సరుకుల్ల మార్చేశారు. వందల కోట్లకు లక్షల మంది నిరుద్యోగుల జీవితాలను తాకట్టు పెట్టారు. రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలో 2లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కేసీఆర్ పాలనలో రైతులు, నిరుద్యోగులకు ఒరిగిందేమీ లేదు. టీఆరెస్ ను బీఆరెస్ గా మార్చి పార్టీ విస్తరణకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ మోడల్ కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ప్రచారం చేసుకుంటున్నారు. ఐటీ ఉద్యోగం వదిలేసి శరద్ మర్కర్ అనే వ్యక్తి బీఆరెస్ లో చేరారని పత్రికల్లో ప్రచారం చేసుకున్నారు. ఏప్రిల్ 10న బీఆరెస్ లో చేరిన అతనికి మే 2న సీఎం ప్రైవేటు సెక్రెటరీగా నియమించారు. ఇందుకు సంబంధించిన జీవోను రహస్యంగా ఉంచారు. సొంత రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేయని కేసీఆర్ పక్క రాష్ట్రంలో వాళ్ళను తెచ్చి పెట్టుకుంటున్నారు. పరాయి రాష్ట్రంలో పరపతి పెంచుకునేందుకు కిరాయి మనుషులను తెచ్చి పెట్టుకుంటున్నారు. ఎవరి సొమ్మని ఏడాదికి 18లక్షలు అతనికి జీతం ఇస్తున్నారు. తక్షణమే ఈ జీవోను రద్దు చేయాలని అయన అన్నారు. తెలంగాణలోని 20లక్షల విద్యార్థులకు, 30లక్షల నిరుద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నా. 8న జరిగే యువ సంఘర్షణ సభకు తరలిరండి. రైతు డిక్లరేషన్ లా సరూర్ నగర్ సభలో యూత్ డిక్లరేషన్ ను ప్రియాంక గాంధీ ప్రకటిస్తారని అన్నారు. కేసీఆర్ పై కాంగ్రెస్ చేస్తున్న పోరాటానికి విద్యార్థి, నిరుద్యోగులు మద్దతుగా తరలిరండి. బీజేపీని గెలిపించేందుకే కర్ణాటకలో కేసీఆర్ డ్రామాలు. నిజంగా బీజేపీని ఓడించాలని కేసీఆర్ అనుకుంటే.. కర్ణాటకలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి బీజేపీని ఓడించాలని ప్రకటించాలి. లక్ష్మణ్, కిషన్ రెడ్డి వస్తే హనుమాన్ చాలీసా చదువుకుందాం. కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బీజేపీ నేతలు ఎంఐఎం తో కలిసిపోయారని అయన ఆరోపించారు.

# విమర్శలు లేని ప్రచారం...

**బెంగళూరు :**

కర్ణాటకలో పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ఉంది. అగ్రనేతలందరూ ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మోదీ అయితే ఆరు రోజుల నుంచి రోడ్ షోలతోనూ, బహిరంగ సభలతో హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు. సోనియా గాంధీ కూడా ప్రచారానికి వస్తారంటున్నారు. ఇక బీజేపీలో అయితే మోదీ నుంచి కింది స్థాయి నేత వరకూ కర్ణాటకలోనే తిష్ట వేసి ప్రజలను తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ భజరంగదళ్ ను బ్యాన్ చేస్తామని మ్యానిఫేస్టోలో పెట్టడంతో దానిని ప్రధాన అస్త్రంగా మలచుకుంటున్నారు. కర్ణాటక వ్యాప్తంగా బీజేపీ నేతలు హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్నారు. ప్రధాని మోదీ సయితం సభల్లో జై భజరంగ్ బలి నినాదంతో ఆయన ప్రారంభం... ముగింపు కార్యక్రమంలో ముందుకు వెళుతున్నారు. ఇప్పటికే ప్రధాని మోదీ పర్యటించారు. ఈ నెల 6, 7 తేదీల్లో "నమ్మ కర్ణాటక" పేరుతో బొమ్మనహల్లి నుంచి అర్బన్ ప్రాంతాల్లో 17 నియోజకవర్గాలను కవర్ చేసేలా 36.6 కిలోమీటర్లు రోడ్ షో చేయనున్నారు. ఇక డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదంతో బీజేపీ ప్రచారం చేస్తుంది. ఇక కాంగ్రెస్ కూడా సూటిగానే విమర్శలు చేస్తుంది. బీజేపీ అధికారంలోకి వస్తే కర్ణాటక ఇబ్బంది పడుతుందని చెబుతున్నారు. ప్రియాంక గాంధీ, రాహుల్ రోడ్ షోలకు మంచి స్పందన కనిపిస్తుంది. బీజేపీని ప్రధాని మోదీని టార్గెట్‌గా చేసుకుని అగ్రనేతల ప్రచారం సాగుతుంది. ప్రియాంక, రాహుల్ సభలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తుండటంతో వారిలో కూడా ఆత్మవిశ్వాసం పెరిగింది. సర్వేలు కూడా కాంగ్రెస్ గెలుస్తాయని చెబుతుండటంతో నేతలందరూ ఉత్సాహంతో పనిచేస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి ఇంకా నాలుగు రోజులు మాత్రమే గడువు ఉండటంతో మరింత ఉధృతంగా ప్రచారాన్ని నిర్వహించేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు సమాయత్త మవుతున్నారు. అయితే ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లు జనతాదళ్ ఎస్ పై విమర్శలు చేయడం లేదు. రెండు పార్టీలూ జేడీఎస్ ను పరిగణనలోకి తీసుకున్నట్లు కన్పించడంలేదు. జేడీఎస్‌తో ఎన్నికల అనంతరం పొత్తు ఉండే అవకాశాలు ఉండటంతో ప్రధాన పార్టీలు కుమారస్వామి ఊసే ఎత్తడం లేదు. కుమారస్వామి కూడా బీజేపీ, కాంగ్రెస్‌లతో పొత్తులతో గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. అందుకే రెండు ప్రధాన పార్టీలూ జేడీఎస్ జోలికి మాత్రం పోవడం లేదు. పాత మైసూరు ప్రాంతంలో జేడీఎస్‌కు పట్టుంది. అక్కడ ఆ పార్టీ 30 నుంచి 40 స్థానాలకు పైగానే గెలుచుకునే అవకాశాలున్నాయని సర్వేలు చెబుతుండటంతో రెండు ప్రధాన పార్టీల అగ్రనేతలు జేడీఎస్ ఊసే లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తుండటం కర్ణాటక క్యాంపెయిన్‌లో విశేషంగా చెప్పుకోవచ్చు.

# వైసిపి వైపు ముద్రగడ చూపు?

**అమరావతి :**



కాపు నాయకుడు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మళ్లీ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించాలని అనుకుంటున్నారా అన్నది చర్చకు వస్తోంది. ఆయనను ఇప్పటికే బీజేపీ వైసీపీ అనేకసార్లు తమ పార్టీలలోకి రావాలని ఆహ్వానించారని తెలుస్తోంది. అయిత తుని రైలు ఘటన కేసు తేలకనే ఏ సంగతీ చూద్దామని ముద్రగడ అప్పట్లో చెప్పారని అంటున్నారు. ఇపుడు తుని రైలు ఘటన కేసు కోర్టులో కొట్టేసారు. ఒక విధంగా ముద్రగడ ఫ్రీ బర్డ్. ఆయన మరోమారు రాజకీయాల్లో దిగాలని చూస్తున్నారు అని అంటున్నారు. ముద్రగడ వైఖరి తీసుకుంటే ఆయన తెలుగుదేశలో చేరరు అన్నది అందరికీ తెలిసిందే. చంద్రబాబుకు ఆయన ఆపోజిట్ గానే పనిచేస్తారని అంటున్నారు. ఇక టీడీపీతో పొత్తు పెట్టుకోవాలని చూస్తున్న జనసేన వైపు ఆయన చూసేది లేదు అని అంటున్నారు. దాంతో ముద్రగడ ముందు బీజేపీ వైసీపీ ఆప్షన్లుగా ఉన్నాయి. బీజేపీ పొత్తులతో టీడీపీకి వెళ్ళినా లేక ఒంటరిగా దిగినా రెండూ ఆయనకు కుదిరేవు కాదు కాబట్టి అల్టిమేట్ గా వైసీపీ వైపు వెళ్లేందుకే రెడీ అయ్యారని టాక్ నడుస్తోంది. ఇక ముద్రగడ చివరిసారిగా 2009లో పిఠాపురంలో పోటీ చేసి ట్రయాంగిల్ ఫైట్ లో స్వల్ప తేడాతో ఓటమి పాలు అయ్యారు. ఇపుడు కూడా పిఠాపురం సీటు మీదనే ఆయన కన్ను ఉందని అంటున్నారు. అయితే ముద్రగడ ఈ సీటులో తాను కాకుండా తన కుమారుడు గిరిబాబుని పోటీ చేయించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు అని అంటున్నారు. ఇక వైసీపీ నుంచి వచ్చిన ప్రతిపాదనలు చూస్తే ముద్రగడకు ఎంపీ సీటు ఆయన కుమారుడికి ఎమ్మెల్యే సీటు ఇస్తారని ప్రచారం సాగుతోంది. ముద్రగడ 1999లో కాకినాడ నుంచి ఎంపీగా తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి గెలిచారు. దాంతో ఆయన రెండున్నర దశాబ్దాల తరువాత మరోమారు పోటీ చేస్తారా అన్న చర్చ నడుస్తోంది. ఈ సీటులో 2019లో వైసీపీ గెలిచింది.. ప్రస్తుతం ఈ సీట్లో వైసీపీ నుంచి ఎంపీగా వంగా గీత ఉన్నారు. 2024లో చలమలశెట్టి సునీల్ పోటీ చేస్తారు అని అంటున్నారు. ముద్రగడ బరిలోకి దిగితే మిగిలిన పేర్లు ఉండవని అంటున్నారు. ఇక ముద్రగడ పిఠాపురం సీటు కోరుతూంటే ప్రత్తిపాడు సీటు ఇచ్చేందుకు వైసీపీ సుముఖంగా ఉందని అంటున్నారు. ఈ సీట్లో పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్ ఎమ్మెల్యేగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో తానే గెలుస్తాను అని ఆయన ధీమాగా ఉన్నారు. అయితే ముద్రగడ ఫ్యామిలీ వస్తే వైసీపీ ఓకే అంటుందని గిరిబాబుకు సీటు ఖాయమని అంటున్నారు. కానీ ముద్రగడ ప్రత్తిపాడు నుంచి పోటీ చేయను అని ఒట్టేసుకున్నారని టాక్. ఒకసారి అక్కడ ఆయన ఓడిపోవడంతో ఆ సీటు వద్దని పిఠాపురమే కావాలని కోరే చాన్స్ ఉందని అంటున్నారు. ఇక పిఠాపురంలో వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా పెండెం దొరబాబు ఉన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ఈ సీటును జనసేనకు ఇస్తారని ప్రచారం ఉండడంతో కాకినాడ ఎంపీ వంగా గీతని నిలబెడతారు అని అంటున్నారు. మొత్తానికి ముద్రగడ కోరుకున్న పిఠాపురం సీటు విషయంలో వైసీపీ ఏమంటుందో తెలియదు. ఏది ఏమైనా ముద్రగడ కనుక వైసీపీ వైపు వస్తే కొండంత బలం కాబట్టి ఆ పార్టీ అన్ని సమీకరణలను బేరీజు వేసుకుని పెద్దాయన ఫ్యామిలీకి సీటు ఇస్తుందనే అంటున్నారు. చూడాలి మరి ఏమి జరగనుందో.

## జవాను కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో హెలికాప్టర్ ప్రమాదంలో బోయిన్పల్లి మండలం మరణించిన మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాను అనిల్ కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెలికాప్టర్ ప్రమాదంలో అనిల్ మరణించడం దురదృష్టకరమని, అనిల్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన చెప్పారు. అలాగే అనిల్ పార్థీవ దేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. కాగా, ఇటీవలే అనిల్ తండ్రి ఆరోగ్యం సరిగా లేకపోవడం, కొడుకు పుట్టినరోజు వేడుకలకు హాజరు కావడానికి స్వగ్రామానికి వచ్చాడు. తిరిగి పది రోజుల క్రితం జమ్ము కాశ్మీర్ వెళ్లిన అనిల్ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేక అనిల్ తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు

## కల్తీ ఐస్ క్రీమ్ గుట్టు రట్టు

**మేడ్చల్**



మేడ్చల్ జిల్లా జీడిమెట్లలో కల్తీ ఐస్క్రీమ్ తయారీ కేంద్రం పై బాలానగర్ ఎస్ ఓ టి పోలీసులు దాడి జరిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాణాంతక కెమికల్స్ ఉపయో గిస్తూ, డిలిషియస్ ఐస్క్రీమ్ పేరుతో అమ్మకాలు జరపడాన్ని గుర్తించారు. నిర్వాహకుడు ఫిరోజ్ ను అరెస్ట్ చేసారు. 15లక్షల విలువ చేసే సామగ్రిని సీజ్ చేసారు.

## 50 వ రోజుకు భట్టి పాదయాత్ర

**యాదాద్రి**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గారు చేపట్టిన పీపుల్స్ మార్చి పాదయాత్ర శుక్రవారం 50వ రోజుకు చేరుకున్న సందర్భంగా బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామ శివారులో పీసీసీ జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క గారికి తినిపించారు. మార్చి 16న ప్రారంభమైన పాదయాత్ర మే 5వ తేదీకి 50 రోజులు పూర్తి చేసుకున్నది.

## ఇసుక తరలింపు ఆపాలని అందోళన

**యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూర్ మండల పరిధి లోని బిక్కేరు వాగు నుండి ఇసుక తరలింపుకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని రైతులు ఆందోళన చేపట్టారు. మండల పరిధిలోని కోటమర్తి గ్రామ శివారులోని బిక్కేరు వాగు లో ఇసుక మోతాదు మరియు గ్రౌండ్ వాటర్ నిల్వల సర్వే కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చిన మైనింగ్ మరియు గ్రౌండ్ వాటర్ అధికారులను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆద్వర్యం లో రైతులు అడ్డుకొని నిరసన తెలిపారు.బిక్కేరు వాగు లో అనేక మంది రైతులు బోర్లు వేసుకొని పైపుల ద్వారా తమ వ్యవసాయ పొలాలకు నీళ్లు మళ్లించుకొని పంటలు పండించుకుంటున్నామని, ఇసుక తరలింపుకు అనుమతులు ఇచ్చి తమ పొట్ట కొట్టొద్దని రైతులు వాపోయారు..ఇసుక తరలింపు ద్వారా గ్రౌండ్ వాటర్ తగ్గిపోయి తమకు వ్యవసాయానికి నీళ్లు దొరకవని,దాంతో తమ జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతస్యాని అధికారులతో రైతులు విన్నవించుకున్నారు.ఎట్టి పరిస్థితుల్లో సర్వే చేయడానికి వీలు లేదని రైతులు అధికారులతో తెగేసి చెప్పారు.దీంతో చేసేదేమీలేక సర్వే చేసుకుండానే అధికారులు వెనుదిరిగారు.

## స్టీల్ ప్లాంట్ కోసం కే ఏ పాల్ దీక్ష

**విశాఖపట్నం**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా చేపట్టిన దీక్షలు నేటికీ 813 రోజుకు చేరుకున్నాయి. కూర్మన్న పాలెం శిబిరంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ ఒకరోజు దీక్షలో పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు.కే ఏ పాల్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోని కొనసాగిస్తా మని కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటిం చాలని డిమాండ్ చేశారు.32 ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రవేట్ వ్యక్తులకు కట్టబెడితే సహించేది లేదని హెచ్చరించారు.

## హిందూ ఏక్తా యాత్రకు అసోమ్ సీఎం హజరు

**హైదరాబాద్**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 14న కరీంనగర్ లో నిర్వహించే "హిందూ ఏక్తా యాత్ర"కు అసోమ్ సీఎం హిమంత బిశ్వ శర్మ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారు. హిమంత తోపాటు "హిందూ ఏక్తా యాత్ర"కు బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ కుడా పాల్గోంటున్ఆరు. లక్ష మందితో "హిందూ ఏక్తా యాత్ర" నిర్వహించేందుకు బండి సంజయ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ×"హిందూ ఏక్తా యాత్ర" ద్వారా హిందూ సంఘటిత శక్తిని చాటుతామని బండి సంజయ్ ప్రకటించారు. ×హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడే ప్రతి ఒక్కరూ ఈ యాత్రలో పాల్గొనాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

# వైసీపీలో అంతర్గత పోరు..

**విజయవాడ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత, స్వయంగా సీఎం జగన్‌కు సమీప బంధువు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. తనకు ఇచ్చిన రీజనల్ కోఆర్డినేటర్ బాధ్యతల నుంచి వైదొలిగారు. స్వయం సీఎం జగన్ పిలిచి మీరే కొనసాగాలి అని చెప్పినా ఆయన కుదరదని చెప్పి వెళ్లిపోయారు. తన నియోజకవర్గానికే పరిమిత మవుతానన్నారు. అయితే సీఎం జగన్ తో బంధుత్వం ఉండటం వల్లనే ఆయన అలా ధైర్యంగా చెప్పగలిగారు కానీ ఇలా పార్టీ బాధ్యతల్లో ఉన్న చాలా మంది అసంతృప్తిగా ఉన్నారని చెబుతున్నారు. వీరి అసంతృప్తి ఎందుకు ? సీఎం జగన్ మూడేళ్ల తర్వాత మంత్రి వర్గాన్ని మార్చారు. అందరి దగ్గర రాజీనామాలు తీసుకున్నారు కానీ సగం మందికి మళ్లీ చాన్సిచ్చారు. చాన్సివ్వలేని వారికి పార్టీ పదవులు ఇచ్చారు. ముఖ్యంగా జిల్లా అధ్యక్ష పదవులు, రీజినల్ కోఆర్డినేటర్ పదవులు ఇచ్చారు. పదవి మాత్రమే ఉండదు కానీ.. ప్రోటోకాల్ లోపం రాదని హామీ ఇచ్చారు. అయితే వాస్తవంగా జరుగుతోంది మాత్రం వేరు. రీజనల్ కోఆర్డినేటర్లకు ఎలాంటి ప్రోటోకాల్ లభించకపోగా.. మంత్రి పదవి లేకపోవడంతో జిల్లాలో కూడా ప్రాధాన్యత లేకుండా పోయింది. దీంతో పలువురు మాజీ మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల నుంచి మెల్లగా వైదొలిగారు. ఏడాది క్రితం ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ఆశించిన మేర పనిచేయడంలేదన్న భావనతో అధినేత జగన్ అప్పట్లో రీజినల్ కో ఆర్డినేటర్లుగా నియమించిన వారిలో నుండి పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి, మాజీ మంత్రులు కొడాలి నాని , అనీల్ కుమార్‌య యాదవ్, మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌లను తప్పించి కొత్త వారికి చాన్సిచ్చారు. మొత్తం 8 మందితో రీజి నల్ కోఆర్డినేటర్ల వ్యవ స్థను ఏర్పాటు చేశారు. ఆ తరువాత కూడా పరిస్థితుల్లో మార్పు రాలేదు. ఎనిమిది మంది రీజినల్ కోఆర్డినేటర్లలో బాలినేని రాజీనామా చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎం జగన్ బంధువు, టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి మాత్రం యాక్టివ్ గా ఉన్నారు. మిగిలిన వరు ఎవరూ రీజనల్ కోఆర్డినేటర్లుగా చురుకుగా ఉండటం లేదు. తమను కూడా ఆ బాధ్యతల నుంచి తప్పిస్తే బాగుండని అనుకుంటున్నారు. అధికారంలో ఉండే పార్టీలో సహజంగానే వర్గ పోరాటం ఎక్కువగా ఉంటుంది. రీజినల్ కోఆర్డినేటర్లు అందర్నీ సమన్వయం చేసుకుని పార్టీని బలోపేతం చేయాల్సి ఉంటుంది. కానీ వీరెవర మంత్రులు కాకపోవడం.. ఇప్పటికే ఆయా జిల్లాల్లో ఉన్న మంత్రులు తమ పట్టు కోసం సొంత వర్గాన్ని ప్రోత్సహిస్తూండటంతో సమస్యలు వస్తున్నాయి. అదే సమయంలో ఎన్నికలకు కేవలం మరో ఏడాది మాత్రమే ఉన్న కారణంగా తమ సొంత నియోజక వర్గాలనూ చూసుకోవాల్సి వస్తోంది. దీంతో వారికి కేటాయించిన జిల్లాల్లో పూర్తిస్థాయిలో దృష్టిపెట్ట లేని పరిస్థితి ఉందని అంటున్నారు. ఇప్పటికే పార్టీ పరంగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశాలు, స్థానిక సమస్యలు-నిధుల వేట, మరోవైపు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ నిర్వహణ, నిన్నటి వరకూ జగనన్నే మా భవిష్యత్ వంటి వాటినీ సమన్వయం చేసుకోలేపోతున్నారు. ఇన్ని బాధ్యతలు ఎందుకని.. ముందు తాము గెలవడం ముఖ్యమని.. ఆ దిశగా ప్రయత్నిస్తున్నట్లుగా చెబుతున్నారు.

# కోటప్ప కొండ ఈవో అత్యుత్సాహం

**గుంటూరు:**

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయ ఈవో వేమూరి గోపిపై ఆలయ పూజారులు, సిబ్బంది తిరుగుబాటు బావుటా ఎగరేశారు. స్వామివారికి సమర్పించ వలసిన నిత్య కైంకర్యాలకు సహకరించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. భక్తుల ఎదుటే పూజారులను, సిబ్బందిని గౌరవం లేకుండా తీవ్రమైన పరుష పదజాలంతో దుర్భాషలా డుతున్నారని ,తమ మనోభావాలు దెబ్బతినేల కించపరుస్తున్నారని,ఓ లేఖపై రాసి ఇూ గోపీకి అందచేసి వెళ్లిపోయారు.మే 4వ తేదీ నుంచి పూర్తిగా కొండ పైనా క్రింద స్వామివారికి నిత్య కైంకర్యాలు, విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా స్వామి వారి కైంకర్యాలకు స్వామివారి ఆభరణాలకు, భక్తులు అందించే కానుకులకు భద్రత లేకుండా పోవడంతో తమ మనసులో అశాంతి నెలకొని అభద్రత భావంతో ఉన్నామని పూజారులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఆగమ సాంప్రదాయానికి విరుద్ధంగా తమ చేత స్వామి కార్యక్రమాల విషయంలో భయపెట్టి బెదిరించి కార్యక్రమాలు నిర్వహించేలా చేస్తున్నారని ఆరోపించారు. ఈ తిరుగుబాటులో ఆలయ ప్రధాన అర్చకులు కొండ కావూరి అప్పయ్య గురుకుల్, పూజారులు రంగవఝ్వల కిరణ్ కిషోర్ శర్మ, ఫణింద్ర దుర్గ, రామకృష్ణ వేద వ్యాస్, కే సత్యం, కెవి సుబ్రహ్మణ్యం, అలానే ఆలయ సిబ్బంది కొండయ్య, నాగిరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు విధులు బహిష్కరిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. అర్చకుల ఆరోపణలను ఆలయ ఇఒ వేమూరి గోపి ఖండించారు. అర్చకులతో తాను అనుచితంగా ప్రవర్తించలేదని, దుర్భాషలాడలేదని తెలిపారు. నిబంధనల మేరకు పని చేయాలని మాత్రమే ఆదేశించానని చెప్పారు. ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు డిప్యూటీ ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి చర్చిస్తున్నారని, యాత్రికుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఓ వైపు ఈవో మరో వైపు అర్చకులు పట్టిన పట్టు విడువకపోవడంతో కోటప్పకొండలో కైంకర్యాలు నిలిచిపోయినట్లుగా తెలుస్తోంది. దీనిపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నర్సరావుపేటలో కోటప్పకొండపై ఉన్న త్రికోటేశ్వరస్వామి వారి ఆలయం అత్యంత మహిమాన్వితమైనదిగా గుర్తింపు పొందింది. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రతీ రోజూ వస్తూంటారు. అయితే ఈవోకు.. అర్చకులకు ఈ మధ్య కాలంలో ఏర్పడిన వివాదాలతో సమస్యలు ప్రారంభ మయ్యాయి. ఎవరూ తగ్గకపోవడంతో పూజాధికాలకూ సమస్యలు ఏర్పడ్డాయి.

# విశాఖలో భారీగా మిరియాల పంటలు

**విశాఖపట్టణం :**



మిరియాల సాగుకు కేరళ పెట్టింది పేరు. ఇప్పుడు విశాఖ మన్యంలోనూ మిరియాలు సాగవుతున్నాయి. దిగుబడిలోనే కాకుండా నాణ్యతలోనూ మన్యం మిరియం కేరళకు గట్టి పోటీ ఇస్తోంది. కేరళలో పండే మిరియాల కంటే నాణ్యమైన ఆర్గానిక్ మిరియాలను విశాఖ మన్యం అందిస్తోంది. ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకుండానే.. ఇంకా చెప్పాలంటే పైసా పెట్టుబడి లేకుండానే గిరిజన రైతులు వీటిని పండిస్తున్నారు. ఈ ఏడాది ఒక్క మిరియాల పంట ద్వారానే మన్యం రైతులు రూ.150 కోట్ల వరకూ ఆదాయాన్ని ఆర్జించారంటే విశేషమే మరి. విశాఖ మన్యంలో కాఫీ తోటల్లో అంతర పంటగా మిరియాల సాగు జరుగుతోంది. కాఫీ తోటల ద్వారా కాపును బట్టి ఎకరానికి రూ.25 వేల నుంచి రూ.40 వేల వరకూ ఆదాయం వస్తుంటే.. అందులో అంతర పంటగా వేస్తున్న మిరియాలతో రూ.40 వేల నుంచి రూ.60 వేల వరకూ అదనపు ఆదాయం సమకూరుతోంది. మిరియాల సాగుకు సూర్యరశ్మితో పాటు తగిన నీడ కూడా ఉండాలి. నీరు నిలవని ఏటవాలు భూమి అవసరం. పాదులు 20 నుంచి 30 అడుగుల ఎత్తుకు పెరుగుతాయి కాబట్టి వాటికి ఆసరాగా ఎత్తయిన చెట్లు ఉండాలి. విశాఖ మన్యంలోని కొండవాలు ప్రాంతాలు సాగుకు అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం 98 వేల ఎకరాల కాఫీ తోటల్లో రైతులు అంతర పంటగా మిరియాల పాదులు వేశారు. ఒకసారి మొక్క వేస్తే రెండో ఏట నుంచే కాపు మొదలవుతుంది. 20 సంవత్సరాల పాటు జనవరి నుంచి ఏప్రిల్?మే నెల వరకూ ఫలసాయం వస్తుంది. ఈ ప్రాంతంలో కాఫీ మొక్కలకు నీడ కోసం పొడవుగా ఎదిగే సిల్వర్ ఓక్ చెట్లను పెంచుతున్నారు. ఆ చెట్ల మొదలులో మిరియం మొక్కలు నాటుతున్నారు. పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ద్వారా గిరిజన రైతులను మిరియాల సాగు వైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం కరియా ముండ, పన్నియూరు-1 అనే రకాల మిరియాలు సాగవుతున్నాయి. వాటికన్నా అధిక దిగుబడి, నాణ్యమైన ఉత్పత్తిని ఇచ్చే మేలు రకాల మొక్కల (మదర్ ప్లాంట్ల)ను కోజికోడ్‌లోని భారత సుగంధ ద్రవ్యాల పరిశోధన సంస్థ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పైసెస్ రీసెర్చ్ ఐఐఎస్‌ఆర్) నుంచి తీసుకొచ్చి చింతపల్లిలో నర్సరీల్లో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో శక్తి, మలబార్ ఎక్సెల్, పౌర్ణమి, గిరిముండ, పంచమి, శుభకర, శ్రీకర రకాల మొక్కలు ఉన్నాయి. వాతావరణం అనుకూలించడంతో ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల మిరియాల దిగుబడి వచి?చంది. 3.2 కిలోల పచ్చి మిరియాలను ఎండబెడితే ఒక కిలో ఎండు మిరియాలు వస్తాయి. వాటి ధర కిలో రూ.360 నుంచి రూ.400 వరకూ ఉంది. ఈ లెక్కన గిరిజన రైతులకు దాదాపు రూ.150 కోట్ల వరకూ అదనపు ఆదాయం మిరియాలతో సమకూరింది.

## భజరంగ్ దళ్ అందోళన

**హైదరాబాద్**

నాంపల్లి లోని గాంధీ భవన్ ముందు బీజేపీ, బజరంగ్ ధళ్ నేతలు, కార్యకర్తలు బైఠాయించి, ఆందోళనకు దిగారు. కొంతమంది బిజెపి బజరంగ్ దళ్ కార్యకర్తలు గాంధీభవన్ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు వారంతా బైఠాయించి ఆందోళన చేసారు. పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు.

## జీవన్ రెడ్డి ఇంటి ముట్టడి

**జగిత్యాల**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లేందుకు బీజేపీ శ్రేణులు ప్రయత్నించాయి. వారిని పోలీసులు అడ్డుకున్నారు. అయినా అందోళనకారులు బారికెట్ల పై దూసుకెళ్లారు. కాంగ్రెస్ కార్యాలయం దగ్గర హనుమాన్ చాలీసా పఠనం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బిజెపి నాయకురాలు భోగ శ్రావణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మతోన్మాదం కు పాల్పడుతోంది. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే హిందూ ధర్మాన్ని సమూలంగా నాశనం చేయడానికి పూనుకుంటుందని అన్ఆరు. హనుమాన్ చాలీసా పారాయణము చేస్తామన్న స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారని అన్నారు. భజరంగ్ దళ్ ను బ్యాన్ చేస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టలో నుండి తీసేయాలి. హిందూ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

## పోలీసుల అదుపులో చైన్ స్నాచర్స్

**మాదాపూర్**

గత నేల 27 న గచ్చిబౌలి లో చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డ ఇద్దరు నిందితులను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేసారు. నిందితుల వద్ద నుండి ఓ బంగారు గొలుసు,రెండు మొబైల్ ఫోన్ లు,ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.మాదాపూర్ డీసీపీ శిల్పావల్లి మాట్లాడుతూ గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో 27న ఓ మహిళ మెడలో నుండి నిందితులు చైన్ స్నాచింగ్ చేసారు. గచ్చిబౌలి సినర్జీ పార్క్ వద్ద రాత్రి సమయంలో ఘటన జరిగింది. ఆ సమయంలో సినర్జి పార్క్ వద్ద లైటింగ్ కూడా సరిగ్గా లేదు. ఇందిరానగర్ వద్ద వాహనాల తనిఖీల్లో నిందితులు పట్టుబడ్డారు. పట్టుబడ్డ ఇద్దరు నిందితులు దారుపల్లికి చెందిన వారిగా గుర్తించారు. ఈఎంఐ లకు డబ్బులు కట్టేందుకు నిందితులు చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారు. ఇద్దరిలో ఒకరికి జాబ్ వుంది. ఇంకొకరు నిరుద్యోగి అని అన్నారు. నేను సైతం కెమెరాల వల్ల చైన్ స్నాచర్ లను పట్టుకోవడం జరిగిందని అన్నారు.
మహిళలు ఆభరణాలను ధరించినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి. స్కార్ఫ్,దుపట్టా లాంటివి రక్షణగా ఒంటి పై ధరించాలి. విలాసాలకు అలవాటు పడ్డ వారు చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్నారు. మహిళలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## పోలీసు స్టేషన్ లో షర్మిల పిర్యాదు

**హైదరాబాద్**

వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి షర్మిల శుక్రవారం నాడు బేగం బజార్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. టీఎస్పిఎస్సీ లో ఐటీ శాఖ వైఫల్యం పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పిర్యాదు లో పేర్కోన్నారు. షర్మిల మాట్లాడుతూ సిట్ దర్యాప్తు పై మాకు నమ్మకం లేదు. పేపర్ లీకులకు ఐటీ శాఖ లోపాలే కారణం. ఒక ఐపి అడ్రస్ తెలిస్తే సులభంగా పేపర్ ఎలా లీక్ చేయొచ్చు..? ఐపి అడ్రస్ తెలిస్తే ఏ కంప్యూటర్ అయినా హ్యాక్ చేయొచ్చా..? 2000 ఐటీ శాఖ చట్టం ప్రకారం ప్రభుత్వ పరిధిలో వాడే ప్రతి కంప్యూటర్ ఆడిట్ జరగాలని అన్నారు.
ప్రభుత్వ పరిధిలో వాడే ప్రతి కంప్యూటర్ ఐటీ శాఖ పరిధిలో ఉంటుంది. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వైఫల్యం ఇది. కేటీఆర్ , అయన పీయే కి ఇందులో హస్తం ఉంది. అందుకే సిట్ దర్యాప్తు వేశారు. ప్రగతి భవన్ నుంచే సిట్ దర్యాప్తు సాగుతుంది. ప్రగతి భవన్ చెప్పినట్లే దర్యాప్తు సాగుతుంది. రాష్ట్రంలో డిజిటల్ భద్రత లేదు. కేటీఆర్ నాకు సంబంధం లేదు అంటున్నాడు. పేపర్ లీకుల వెనుక నేను బాధ్యుడిని కాదు అంటున్నాడు. ప్రతి కంప్యూటర్ కి నేను నేను మంత్రిని కాదు అంటున్నాడు. రాష్ట్రంలో ఏ సిస్టమ్ కి ఆడిట్ లేదు. ఆడిట్ చేసినట్లు సర్టిఫికెట్ లు లేవు.టీఎస్పీఎస్సీలో లో ఏ కంప్యూటర్ కి ఫైర్ వాల్స్ లేవు. కంప్యూటర్లు భద్రత ఉన్నాయని సర్టిఫికెట్ లు బయట పెట్టాలి. భద్రత లేకుండా మళ్ళీ పరీక్షలు పెడుతున్నారు. మళ్ళీ పేపర్ లీక్ కాదని గ్యారెంటీ ఎంటి..? కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి కాబట్టి ఆయన మీద కేసు పెట్టాం. ఇది చిన్న కేసు అయినట్లు.. సిట్ తోనే మమ అనిపిస్తున్నారు. తీగ లాగితే ప్రగతి భవన్ డొంక కదులు తుంది అని భయం. రాష్ట్రంలో 80 వేల ఉద్యోగాల భర్తీ అని కేసీఅర్ చెప్పాడు. అసెంబ్లీ లో నిలబడి చెప్పి రెండేళ్లు దాటింది. ఇప్పటి వరకు 30 వేల ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడ్డాయని హడావిడిగా పరీక్షలు పెడుతున్నారని ఆమె ఆరోపించారు.

## ముందస్తు అరెస్టులను ఖండించిన ఈటల

**హైదరాబాద్**

మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఎక్కడో హుస్నాబాద్, హన్మకొండలో మంత్కరి పర్యటిస్తే హుజురాబాద్ లో అరెస్టులు చేయడం ఏంటి ? పోలీసు రాజ్యం నడిపిస్తున్నారా ? అంత భయం ఎందుకని నిలదీసారు. పోలీస్ బూట్ల చప్పుళ్ళ పహారాలో పర్యటిస్తున్న మీరు ప్రజల విశ్వాసం కోల్పోయారు. నియంతల్లా వ్యవహరిస్తున్నారు. తగిన మూల్యం చెల్లించక తప్పదు. అరెస్ట్ చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని అయన డిమాండ్ చేసారు. .

# అక్టోబరు నాటికి ఫిషింగ్ హార్బర్

**విజయవాడ :**

మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. సముద్రపు మొగ నుండి 3 కిలోమీటర్ల ప్రధాన కాలువ మార్గంలో 22 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తొలగింపు చేపట్టారు. రూ.348 కోట్లతో ఫిషింగ్ హార్బర్ వద్ద జరుగుతున్న పనులను మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్ పలువురు కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. హ మచిలీపట్నం గిలకలదిండిలో సముద్రపు మొగ నుండి 3 కిలోమీటర్ల ప్రధాన కాలువ మార్గంలో 22 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికను డ్రెడ్జర్ల సహాయంతో 70 శాతం తవ్వకం పనులు దాదాపుగా పూర్తయ్యాయి. వేసవి కాలం అయినప్పటికి వర్షాలు కారణంగా కొంత మేర పనుల కు ఆటంకం ఏర్పడిందిన,వర్షాలు తగ్గగానే పనులను వేగవంతం చేసేందుకు అవసరం అయినచర్యలు తీసుకోవటం తో పాటుగా,నిర్మాణ పనులను సాంకేతికంగా పూర్తి చేయనున్నట్లు అధికారులు వారికి వివరించారు. మచిలీపట్నం లో సముద్రంలో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల చిరకాల స్వప్నం మరికొద్ది నెలల్లో అందుబాటులోకి రానుందని వైసీపీ నేతలు ప్రకటించారు. 2009 సంవత్సరం నుండి సముద్రము మొగలో పూడిక తీయించాలని డిమాండ్ ఈ ప్రాంతంలో ఉందన్నారు. కేవలం సముద్రపు పోటు సమయంలోనే చేపల వేటకు వెళ్లే పడవలు తీరానికి వస్తున్నాయని, మొగలో పూడిక సమస్య తీవ్రంగా ఉండడంతో పడవలు సముద్రంలోనికి వెళ్లలేకపోతున్నాయని ఆ సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. మచిలీపట్నం లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 చోట్ల ఆధునిక వసతులతో కూడిన ఫిషింగ్ హార్బర్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి, జట్టీల నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా మత్స్యకారులకు రూ. 348 కోట్లతో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుకు రూపకల్పన జరిగింది. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పరిధిలో 28 ఎకరాలలో 23 భవనాలు నిర్మితమవుతున్నాయి. అందులో ఆక్షన్ హాల్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, గేర్ కటింగ్, రెస్ట్ హౌస్, పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంక్, రోజుకి 3 వేల ఐస్ బ్లాకులను తయారు చేసే ఐస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, క్యాంటీన్, తదితర భవనాలు ఈ ప్రాంగణంలో నిర్మిస్తారు. ఇప్పుడు జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు 3.5 మీటర్ల లోతున, 10.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి త్రవ్వడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. దీని వలన రాబోయే 50 ఏళ్ల దాకా మత్స్యకారులకు సముద్రపు మొగలో ఎటువంటి ఇసుక మేట అడ్డంకి లేకుండా చేపలవేటకు సురక్షితంగా వెళ్లేందుకు వీలు పడుతుందని వివరించారు. సముద్ర మొగకు దక్షిణం వైపు గల కృష్ణా నది సిల్ట్ కారణంగా మొగ పూడికకు కారణం అవుతుందని, దీని నివారణకు దక్షిణం వైపు 1240 మీటర్లు, ఉత్తరం వైపు 1150 మీటర్ల పొడవైన గోడ నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. మత్స్యకారులు ఫిషింగ్ చేశాక దిగుమతి కోసం ఒకేసారి 600 బోట్లు నిలబెట్టేందుకు వీలుగా పార్కింగ్ ను 790 మీటర్ల 'కే' వాల్ కూడా నిర్మించడం ఇక్కడ ఫిషింగ్ హార్బర్ స్పెషాలిటిగా చెప్పవచ్చు..మత్స్య సంపద ఎగుమతి దిగుమతుల కోసం మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, పనులన్నీ శరవేగంగా జరుగుతున్నాయని అదికారులు తెలిపారు.

# ఏపీ భవన్ లెక్క తేలేనా

న్యూఢిల్లీ, మే 5, (న్యూస్ పల్స్)

విభజన హామీల్లో భాగంగా ఢిల్లీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవన్‌ను ఏపీకి, తెలంగాణకు విభజించే ప్రక్రియలో భాగంగా కేంద్ర హోంశాఖ కీలక ప్రతిపాదనలు చేసింది. భూములు, భవనాల విభజనపై గతంలో ఆంధ్రప్రదేశ్ మూడు ప్రతిపాదనలు చేసింది. ఆస్తుల విభజనపై తాజాగా తెలంగాణ మరో ప్రతిపాదన తెరపైకి తెచ్చింది. గోదావరి, శబరి బ్లాకులు, నర్సింగ్ హాస్టల్ పక్కనే ఉన్న ఖాళీ స్థలం తమకు ఇవ్వాలని తెలంగాణ ప్రతిపాదించగా, కేంద్ర హోంశాఖ మాత్రం తెలంగాణ ప్రతిపాదనకు పూర్తిగా భిన్నంగా ప్రతిపాదన చేసింది. 7.64 ఎకరాల పటౌడీ హౌస్‌ను తెలంగాణ తీసుకోవాలని, మిగిలిన 12.09 ఎకరాల ఖాళీ భూమి ఏపీ తీసుకోవాలని ప్రతిపాదించింది. ఆ ఆస్తులను 58:42 నిష్పత్తిలో ఏపీ, తెలంగాణ పంచుకోవాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సూచించింది. ఏపీకి అదనపు భూమి దక్కితే తెలంగాణకు ఏపీ నుంచి భర్తీ చేసుకోవాలని సూచించింది.ఈ ఆంధ్రప్రదేశ్ భవన్ విభజనకు సంబంధించి దీనిపై ఇప్పటికే చాలామార్లు సమావేశాలు జరిగాయి. తెలంగాణ చేసిన ప్రతిపాదనలను ఏపీ తిరస్కరించడంతో సమస్య పరిష్కారం కాలేదు. పదే పదే జాప్యం జరుగుతూ వస్తోంది. ప్రస్తుతం ఏపీ భవన్ సముదాయంలోని భవనాలను రెండు రాష్ట్రాలు ఉపయోగించుకుంటున్నాయి. దీని ఆస్తులను పంచేందుకు ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ కార్యాలయంలో ఇటీవలే కీలక సమావేశాన్ని కూడా నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర సంబంధాల సంయుక్త కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. అయితే, తెలంగాణ నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కే రామకృష్ణారావు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్.. ఏపీ నుంచి ఎస్ఎస్ రావత్, ఏపీ రీ ఆర్గనైజేషన్ సెక్రటరీ ప్రేమ్‌చంద్రారెడ్డి, రెసిడెంట్ కమిషనర్ ఆదిత్యనాథ్‌దాస్, ఏఆర్సీ హిమన్షు కౌశిక్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. తాజాగా ఏపీ భవన్ విభజనపై కేంద్ర హోం శాఖ పై ప్రతిపాదనలు చేసింది.పటౌడీ హౌస్‌లో తమకున్న ఏడెకరాలకు పైగా స్థలాన్ని తీసుకుని అక్కడ కొత్త భవనాన్ని నిర్మించుకోవాలని ఏపీ అధికారులను తెలంగాణ ప్రభుత్వం గతంలో చాలాసార్లు కోరింది. నిజాం నిర్మించిన హైదరాబాద్ హౌస్‌కు అనుకొని ఉన్న స్థలంతో రాష్ట్ర ప్రజలకు భావోద్వేగ సంబంధాలున్నాయని తెలంగాణ ప్రభుత్వం తొలి నుంచి చెబుతూ ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో శబరి బ్లాక్ అనేది గవర్నర్‌కు విడిది కేంద్రంగా ఉండేది. దీంతో పాటు సీనియర్ రాజకీయ నాయకులు ఢిల్లీ పర్యటనకు వచ్చినప్పుడు ఇందులోనే బస చేసేవారు. శబరి, గోదావరి బ్లాక్‌ల మధ్య రోడ్డు ఉంది. శబరి బ్లాక్ సైతం తెలంగాణకే కావాలని అధికారులు కోరారు.

# 13 తర్వాతే పొంగులేటి నిర్ణయం

**హైదరాబాద్ :**

ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలో చేరనున్నారన్న అంశంపై సస్పెన్స్ కొనసాగుతోంది. బీఆర్ఎస్‌తో తెగతెంపులు చేసుకున్న పొంగులేటిని తమ పార్టీలో చేర్చుకునేందుకు గత కొన్ని మాసాలుగా అటు కాంగ్రెస్.. ఇటు బీజేపీలు ప్రయత్నిస్తున్నాయి. ఆ రెండు పార్టీలకు చెందిన నేతలు పొంగులేటిని తమ పార్టీలో చేరాలని ఇప్పటికే బహిరంగ ఆహ్వానం పలికారు. ఆ పార్టీలకు చెందిన కొందరు వ్యూహకర్తలు కూడా ఆయనతో తెరవెనుక సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. అటు షర్మిల పార్టీలో పొంగులేటి చేరుతారని కూడా ఓ సందర్భంలో ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంలో ఆయన ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేదు. దీంతో ఆయన రాజకీయ భవితవ్యంపై ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తినెలకొంటోంది.

ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఆయనతో భేటీకానున్నారు. బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ నేతృత్వంలోని బీజేపీ నేతల బృందం పొంగులేటిని కలవనున్నారు. పొంగులేటి నివాసంలోనే ఈ లంచ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీలోకి రావాలని పొంగులేటిని బీజేపీ నేతలు ఆహ్వానించనున్నారు. గత కొద్ది రోజులుగానే పొంగులేటితో ఈటల రాజేందర్ సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే ఈ విషయంలో పొంగులేటి ఇంకా ఓ నిర్ణయానికి రాలేకపోతున్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ లేదా బీజేపీలో చేరాలని పొంగులేటి సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఏ పార్టీలో చేరాలన్న విషయంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాతే పొంగులేటి ఏ పార్టీతో కొత్త రాజకీయ జర్నీని మొదలుపెట్టాలనే విషయంలో నిర్ణయం తీసుకుంటారని సమాచారం. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బీజేపీ గెలిస్తే ఆ పార్టీలో చేరుతారని ఖమ్మం రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారాన్ని సొంతం చేసుకుంటే.. ఆ పార్టీ వైపు పొంగులేటి మొగ్గుచూపే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. అంటే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మే 13న వెలువడనుండగా.. పొంగులేటి ఏ పార్టీలో చేరబోతున్నారన్న విషయంలో ఆ తర్వాతే క్లారిటీ రావొచ్చని తెలస్తోంది.పొంగులేటి బీజేపీలో చేరికపై ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి దగ్గరికి ఈటెల వెళ్లారన్న సమాచారం తనకు లేదన్నారు. తన దగ్గర ఫోన్ లేదని, అందుకే ఇప్పటిదాకా సమాచారం రాలేదని చెప్పారు. అయితే ఈ విషయంలో తనకు చెప్పకపోవడం తప్పేం కాదన్నారు. పొంగులేటి పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామన్నారు. తెలంగాణలో రాక్షస రాజ్యంపై పోరాడేందుకు ఎవరినైనా కలుపుకుపోతామన్నారు. పార్టీలో ఎవరి పని వాళ్ళు చేసుకుంటూ వెళ్తారని చెప్పారు. తనకు తెలిసినవారితో తాను మాట్లాడుతానని ఈటెలకు తెలిసినవారితో ఆయన మాట్లాడతారని.. ఇందులో తప్పేంలేదని బండి సంజయ్ అన్నారు.

# 137 కేంద్రాల్లో ఎంసెట్ పరీక్షలు

**హైదరాబాద్ :**

తెలంగాణ ఎంసెట్ సహా అన్ని ప్రవేశ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు. ఎంసెట్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక సిట్టింగ్ పరిశీలకుడిని నియమిస్తున్నామని లింబాద్రి వెల్లడించారు. మే 10 నుంచి ఎంసెట్ ప్రారంభం కానుండటం, ఆ తర్వాత నెలంతా ప్రవేశ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ఆచార్య కట్టా నర్సింహారెడ్డి, ఎంసెట్, ఇతర సెట్‌ల కన్వీనర్లతో కలిసి మే 2న మండలి కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎంసెట్ పరీక్ష పర్యవేక్షణకు గతంలో రెండు నుంచి అయిదు కేంద్రాలకు ఒక ఫ్లయింగ్ పరిశీలకుడు ఉండేవారని.. ఈ సారి సిట్టింగ్ స్క్వాడ్ తరహాలో పనిచేసేలా ప్రతి సెంటర్‌కూ ఓ పరిశీలకుడు ఉంటారని పేర్కొన్నారు. గతేడాదితో పోల్చుకుంటే ఈ సారి ఎంసెట్ రెండు విభాగాలకు కలిపి 54 వేల వరకు దరఖాస్తులు పెరిగాయని.. ఇంజినీరింగ్‌కు 29 పరీక్షా కేంద్రాలు పెంచామన్నారు. ఇప్పటికే 2లక్షలకు పైగా విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని చెప్పారు. ఈ ఏడాది ఎంసెట్‌కు మొత్తం 137 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, ఈసారి కొత్తగా 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని లింబాద్రి తెలిపారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఆలస్యమైతే అనుమతించేది లేదని స్పష్టం చేశారు. లాసెట్‌ను ఒకే రోజు మూడు సెషన్లలో, ఈసెట్ పరీక్ష ఒకే పూటలో పూర్తిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ తెలిపారు. ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు ప్రాసెస్‌లో ఉందని తెలిపారు. జేఎన్‌టీయూ వీసీ కట్టా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది కొత్తగా బయోటెక్నాలజీ కోర్సు ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. కొత్త కోర్సుల కోసం ప్రైవేట్ కాలేజీల దరఖాస్తులు ఏఐసీటీఈ పరిశీలనలో ఉన్నాయన్నారు. కాలేజీల్లో తనిఖీలు మరో నాలుగైదు రోజుల్లో పూర్తవుతాయని వీసీ తెలిపారు. మే 10 నుంచి 15 వరకు ఎంసెట్ అగ్రికల్చర్, ఇంజినీరింగ్ పరీక్షలు జరగనున్నాయి. మే 10, 11న అగ్రికల్చర్, మెడికల్.. 12, 13, 14 తేదీల్లో ఇంజినీరింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ పరీక్షలైనందున అన్ని చోట్లా కంప్యూటర్లు సక్రమంగా పనిచేస్తున్నాయని సాంకేతిక ఆడిట్ కూడా చేయించామని చెప్పారు. పరీక్ష సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఈ విధానాన్ని కొత్తగా అమలు చేస్తున్నామన్నారు. గత ఏడాది ఎడ్‌సెట్‌ను ఒకే రోజు మూడు విడతలుగా జరిపామని.. ఈ సారి లాసెట్‌నూ అలాగే నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ప్రవేశాలు పొందిన రెండు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతి లేదు కదా.. అన్న ప్రశ్నకు లింబాద్రి బదులిస్తూ.. బిల్లు ప్రాసెస్‌లో ఉందని చెప్పారుఈ సందర్భంగా ఎంసెట్ ఛైర్మన్, జేఎన్‌టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రాంగణంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి 60 సీట్లతో సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో బీటెక్ బయోటెక్నాలజీ బ్రాంచీని ప్రవేశ పెడుతున్నామన్నారు. ఏడాదికి రూ.లక్ష ఫీజు ఉంటుందని పేర్కొన్నారు. అనుబంధ గుర్తింపు ఇచ్చేందుకు మరో నాలుగైదు రోజుల్లో కళాశాలల తనిఖీలు పూర్తవుతాయన్నారు. సమావేశంలో ఎంసెట్ కన్వీనర్ డీన్ కుమార్, కో కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, పీజీఈసెట్, ఈసెట్, లాసెట్ కన్వీనర్లు శ్రీరాం వెంకటేశ్, రవీందర్‌రెడ్డి, విజయలక్ష్మి, ఎడ్‌సెట్ కో కన్వీనర్ శంకర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు

# తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా ప్రియాంక గాంధీ?

**హైదరాబాద్ :**



ఈ ఏడాది చివరిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తమవుతున్న తెలంగాణ కాంగ్రెస్‌లో జోష్ నింపాలని ఆ పార్టీ అధిష్ఠానం యోచిస్తోందా?. టీ-కాంగ్రెస్ నేతల మధ్య సమన్వయం, ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రియాంక గాంధీని రంగంలోకి దించబోతోందా?. రాష్ట్ర కాంగ్రెస్ బాధ్యతలు ఆమె చేతుల్లో పెట్టబోతోందా?... పార్టీ అగ్రనేత, ఏఐసీసీ సెక్రటరీ జనరల్ ప్రియాంక గాంధీ ఈ నెల 8న 'యూత్ డిక్లరేషన్' ప్రకటించేందుకు రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఈ ఊహాగానం తెరపైకి వచ్చింది.ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ప్రశ్న ఎదురైంది. ప్రియాంకను తెలంగాణ ఇన్‌చార్జిగా నియమించబోతున్నారా? అని ఏబీఎన్ ప్రశ్నించగా ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. " ప్రియాంక తెలంగాణ ఇంఛార్జిగా వస్తే మంచిదే" అని అన్నారు. ఈ సమాధానంలో ఎలాంటి క్లారిటీ లేకపోయినప్పటికీ ఆయన ఖండించలేదు. దీంతో మరోసారి ఈ ప్రచారం ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఇదిలావుండగా తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా పనిచేసిన ఇన్‌ఛార్జీలు ఎవరూ సమర్థవంతంగా రాణించలేకపోయారనే పేరుంది. కనీసం పార్టీలో సీనియర్ల మధ్య సఖ్యత కూడా కుదర్చలేకపోయారనే అభిప్రాయాలు ఉన్నాయి. మరి ప్రియాంక గాంధీ ఇన్‌ఛార్జిగా వస్తే ఇక్కడ పార్టీ పరిస్థితులు మారతాయ అనేది ఆసక్తికరంగా మారింది.

## గతంలోనూ ఊహాగానాలు..

ప్రియాంక గాంధీని తెలంగాణ ఇన్‌చార్జిగా నియమించబోతున్నారంటూ గతంలోనూ ఈ తరహా ఊహాగానాలు వెలువడ్డాయి. ఫిబ్రవరి 2019లో ఆమె క్రియాశీల రాజకీయాల్లో అడుగుపెట్టినప్పుడు తొలి బాధ్యతగా తెలంగాణ కాంగ్రెస్‌ను అప్పగించబోతున్నారని ప్రచారం నడిచింది. కాంగ్రెస్ వర్గాలు కూడా ఈ ప్రచారాన్ని ఖండించలేదు. కానీ చివరికి అటువంటిదేమీ జరగలేదు. నాడు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తూర్పు ఉత్తరప్రదేశ్ బాధ్యతలను ఆమెకు అప్పగించారు. దీంతో అప్పటి నుంచి ఈ బాధ్యతల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఇక గతేడాది కూడా ప్రియాంక గాంధీకి దక్షిణాది రాష్ట్రాల బాధ్యతలు అప్పగించబోతున్నారని స్వయంగా కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్‌లో జోష్ నింపడమే లక్ష్యంగా పార్టీ ఈ మేరకు సమాయత్తమవుతోంది. అధిష్ఠానం భేటీలో దీనిపై నిర్ణయం తీసుకోబోతున్నారని పార్టీ లీకులు ఇచ్చింది. అయితే ఇదంతా ప్రచారమేనని తేలిపోయింది. తాజాగా మరోసారి ఈ ప్రచారం తెరపైకి వచ్చింది. మరి ఈసారైన నిజమవుతుందో లేదో వేచిచూడాలి.

# బాలినేని నా మజాకా!

**అమరావతి :**



అధికారుల బదిలీల్లో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు ఏ స్థాయిలో ఉంటుందనేందుకు ఒంగోలు డీఎస్పీ బదిలీ వ్యవహారం మచ్చుతునకగా మారింది. ఇటీవల ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఒంగోలు డీఎస్పీగా అశోక్‌వర్ధన్ బాధ్యతలు చేపట్టగా ఆ వెంటనే ఆయనను దర్శికి బదిలీ చేశారు. అక్కడ డీఎస్పీ నారాయణస్వామిరెడ్డిని ఒంగోలుకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ససేమిరా అనటంతో సీఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు పోలీసు ఉన్నతాధికారులు బదిలీ ఉత్తర్వులు మార్చేశారు. వివిధ రకాల సమస్యలపై అలకబూని పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పదవికి బాలినేని రాజీనామా చేయటం, ఆపై సోమవారం (మే 1, 2023) సీఎం జగన్‌తో భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా ఒంగోలు డీఎస్పీపై బాలినేని సూచించిన వారికే అవకాశం ఇవ్వాలని ఉన్నతాధికారులకు సూచించారు. అయితే అనూహ్యంగా గురువారం రాత్రి అశోక్‌వర్ధన్ ఒంగోలు డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. కొద్దిసేపటికే జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అశోక్‌వర్ధన్ బాధ్యతలు తీసుకున్న విషయాన్ని అధికారికంగా వెల్లడించవద్దన్న సమాచారం పంపారు. అందిన సమాచారం మేరకు.. అప్పటికే డీజీపీ బాలినేనితో మాట్లాడినట్లు తెలిసింది.డీఎస్పీ విషయంలో తాను వెనక్కు తగ్గనని, తాను తాజాగా సూచించిన దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డిని ఒంగోలుకు మార్చి మీరు కావాలంటే అశోక్‌వర్ధన్‌ను దర్శికి వేసుకుంటే అభ్యంతరం లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. ఆ తర్వాత ఉన్నతాధికారుల నుంచి నూతన బదిలీ ఉత్తర్వులు వస్తాయని వేచి ఉండాలని మౌఖిక ఆదేశాలు జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీంతో ఒంగోలు డీఎస్పీగా అశోక్‌వర్ధన్ బాధ్యతలు తీసుకున్న విషయాన్ని ప్రకటించకుండా ఆపేశారు. మరోవైపు డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు రాగానే ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టేందుకు నారాయణస్వామిరెడ్డి ఆగమేఘాలపై సిద్ధమవటం విశేషం. అయితే విజిలెన్స్ నుంచి అశోక్‌వర్ధన్ రిలీవ్ అయి మూడురోజులు పూర్తయినందున నిబంధనల మేరకే బాధ్యతలు తీసుకున్నారని అంటున్నారు. ఏది ఏమైనా కీలకమైన డీఎస్పీ స్థాయి అధికారి బదిలీ ఉత్తర్వులు ఆగమేఘాలపై మారటంతో పవర్ దెబ్బ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చునన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

## ట్రిపుల్ ఐటీ సందర్శించిన జనసేన నేతలు

**నూజివీడు**

జనసేన నేతలు శుక్రవారం నాడు ట్రిపుల్ ఐటీ ని సందర్శించారు. ఫీజులు చెల్లించలేదని విద్యార్థులను రూములు ఖాళీ చేయించి ఇంటికి వెళ్లకుండా ఆపుతున్నారని ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ ఆరోపించారు. జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన తాలుకు తల్లిదండ్రులు ఖాతాల్లో జమైన డబ్బులు ట్రిపుల్ ఐటీ కి చెల్లించాలని విద్యార్థులను ట్రిపుల్ ఐటి యజమాన్యం ఆదేశించింది. స్థానిక ట్రిపుల్ ఐటీ లో ఆరు సంవత్సరాల సమీకృత విద్య అభ్యసించి వెళు తున్న తరుణంలో విద్యార్దులను ఫీజులు చెల్లించాలని ట్రిపుల్ ఐటీ అధికారులు ఆదేశించారు. ఈ ,విషయం తెలుసుకున్న జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీ కి వచ్చారు. వారిని వారిని ట్రిపుల్ ఐటీ గేటు వద్దే ఆపి ట్రిపుల్ ఐటీ అధికారులు గేటు బయటకు వచ్చి వినతిపత్రం స్వీకరించారు. జనసేన నాయకుల ట్రిబుల్ ఐటీ లోకి రానివ్వకుండా గేటు వద్ద ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ అధికారులు పోలీసులు ఆపడంతో విద్యార్థులకు ఏ సమస్య లేనప్పుడు ఎందుకు ఆపుతున్నారంటూ ప్రశ్నించారు. విద్యార్థులను ఇబ్బంది పెడితే ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## కన్నుల పండుగగా చిన వెంకన్న కళ్యాణ మహోత్సవం

**ఏలూరు**

ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చిన వెంకన్న కళ్యాణ మహోత్సవం కన్నుల పండు గగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేతుడైన ఆ శ్రీనివాసునీ కళ్యాణాన్ని తిలకించిన భక్తులు ఆనంద పారవశ్యంలో మునిగితేలారు. స్వామివారి వివాహ మహోత్స వానికి ఆలయ తూర్పు రాజగోపురం ముందర అనివేటి మండపంలో ప్రత్యేక కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా స్వామి, అమ్మవార్లను వేర్వేరు వాహనాల్లో కళ్యాణ మండపానికి తీసుకువెళ్లారు. అక్కడ అర్చకులు స్వామి, అమ్మవార్ల కళ్యాణ మూర్తులను ప్రత్యేక పూలతో అలంకరిం ఛారు. స్వామి అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పట్టు వస్త్రాలు సమర్పించారు. శుభ ముహూర్త సమయాన మంగళ వాయిద్యాలు మేళ తాళాలు నడుమ వేదమంత్రాల సాక్షిగా అర్చకులు జీలకర్ర బెల్లం పూర్తి చేశారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవనీ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎస్ వి సుధాకర్ రావు, ఈవో వేంద్ర త్రినాధరావు, పాలకమండల సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను, తలంబ్రాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ.. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే స్వామివారి ఆశీస్సులు కావాలని, అన్ని ప్రధాన ఆలయాల్లో భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ధార్మిక కార్యక్రమాల ఏర్పాటుకు ప్రతి ఆలయంలో కొంత నిధిని ఏర్పాటు చేశామని, ఈనెల 12 నుంచి 15 వరకు విజయవాడలో అష్టోత్తర శత కుండాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామని, లక్షలాదిమంది భక్తులు యజ్ఞంలో పాల్గొనే విధంగా ఏర్పాటు చేస్తున్నామని, యజ్ఞ ఫలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందించనున్నామని, రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాల కోసం ఈ యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

## కొత్త సెక్రటేరియెట్ లో నీళ్లు

**హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం కొత్త సెక్రటేరియట్ ను ఎంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించి, ప్రారంభించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రూ. 600 కోట్లకు పైగా నిధులు వెచ్చించి రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా, జాతి గర్వపడేలా నిర్మించారు. అయితే, సెక్రటేరియట్ పైన నీరు నిలిచిపోయిందని తాజాగా ఓ వీడియో వైరల్ అవుతుంది. ఇద్దరు వ్యక్తులు ఆ నీళ్లని తోడుతున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. రాష్ట్రంలో విపక్షాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపుల్లో ఈ వీడియో విపరీతంగా వైరల్ అవుతూ ఉంది. ఆ భవనం తెలంగాణ సెక్రటేరియట్ ను పోలినవిధంగానే ఉంది. అంతేకాకుండా, కొత్త సచివాలయం మీడియా సెంటర్‌లోకి కూడా రెండు రోజు రోజుల క్రితం వాటర్ లీక్ అయిన విషయం బయటికి వచ్చింది. శ్లాబ్ మీద నిలిచిన నీరు హాల్‌లోకి లీక్ అయిందని, పిల్లర్‌కి కూడా పగుళ్ళు వచ్చాయని ఫోటోలు బయటికి వచ్చాయి. దానికి తోడు శ్లాబ్ నుంచి నీటి చెమ్మగా మారినట్లుగా ఆ ఫోటోల్లో కనిపించింది. రెండ్రోజుల క్రితం తొలి రోజు సెక్రటేరియట్ కి వచ్చిన ఉద్యోగుల ఫీలింగ్ తెలుసుకోడానికి అక్కడికి చేరుకున్న మీడియా ప్రతినిధులకు ఆ సెంటర్ లో నీళ్లు కనిపించాయి. కోట్లాది రూపాయల ఖర్చుతో సచివాలయాన్ని కట్టినా మీడియా సెంటర్ విషయంలో నిర్లక్ష్యం ఏంటని విలేకరులు ప్రశ్నించారు. ఈ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో నెటిజన్లు, టీఆర్ఎస్ వ్యతిరేకులు కామెంట్లు చేశారు. అకాల వర్షాలకే మీడియా సెంటర్ పరిస్థితి ఇలా ఉంటే ఇక తుపాను సమయాల్లో, వర్షాకాలంలో ఇంకెంత ఘోరంగా ఉంటుందో నని కామెంట్లు చేశారు. అయితే, సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నట్లుగా కొత్త సచివాలయంపైన నీరు నిలవడం, మీడియా సెంటర్ లోకి నీళ్లు కారడం లాంటి విషయా లను సచివాలయ వర్గాలు ధ్రువీకరించలేదు.

## బొంగులో కల్లుకు క్యూ

**ఖమ్మం:**

కల్లు ఇది ఒక రకమైన ఆల్కహాలు. కల్లు పామే కుటుంబానికి చెందిన చెట్ల నుండి తీస్తారు. ఇది చిక్కని, తెల్లని ద్రవం. కల్లును ఆఫ్రికా ఖండం, దక్షిణ భారత దేశం, ఫిలిప్పీన్స్ మొదలైన ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఈత కల్లు, తాటి కల్లు, కొబ్బరి కల్లు, అత్తి కల్లు వంటి రకరకాల కల్లులు గురించి అందరికీ తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో సర్వసాధారణంగా కల్లుని ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా తెలంగాణలో ఇంట్లో శుభకార్యాలు ఉన్నా, స్నేహితులతో పార్టీ చేసుకోవాలనుకున్నా కల్లుకే అధిక ప్రాధాన్యత ఇస్తారు. కల్లు కోసం క్యూలు కడతారు. కల్లు తాగడం ఆరోగ్యానికి మంచిదని చాలామంది భావిస్తారు. అయితే ఇప్పుడు తాటికల్లు, ఈతకల్లులతో పాటు మరికొక కల్లుని ఇష్టంగా తాగుతున్నారు. ఆ కల్లు ఏమిటో తెలుసా బొంగులో కల్లు. అవును మీరు విన్నది నిజమే. అదేంటి ఇప్పటి వరకూ బొంగులో చికెన్ గురించి విన్నాం.. ఇప్పుడు బొంగులో కల్లు ఏమిటా అని అనుకుంటున్నారా.. తాజాగా బొంగులో కల్లు ప్రస్తుతం తెలంగాణలో ట్రెండ్. ఈ కల్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దొరుకుంటుందిజిల్లాలోని అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో గౌడన్నలు బొంగులో కల్లుని తీస్తున్నారు. ఒక్కో తాటి చెట్టుకు మట్టి కుండలకు బదులు.. పదుల సంఖ్యలో వెదురు బొంగులు పెట్టారు. అప్పుడు చెట్టు నుంచి వచ్చే కల్లు బొంగుల్లోకి చేరుతుంది.. అనంతరం కిందకు దించుతారు. అయితే ఇలా వెదురు బొంగులో నుంచి తయారు చేసిన కల్లు.. మట్టి కుండల కల్లు కంటే రుచిగా ఉంటుందని చెబుతున్నారు ఎండాకాలం కావడంతో కుండలో కన్నా వెదురు బొంగులో కల్లు చల్లగా ఉంటుందని అలాగే టెస్ట్ కూడా చాలా భిన్నంగా ఉందని కల్లు ప్రియులు చెబుతున్నారు. అందుకనే ఈ బొంగులో కల్లుకు మంచి డిమాండ్ ఏర్పడింది. బారులు తీరుతున్నారు.

## పార్టీ జెండాలు లేకుండానే బాలినేని బలప్రదర్శన

**ఒంగోలు :**



మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి కొన్నిరోజులుగా ఒంగోలులో లేరనే విషయం తెలిసిందే. అనారోగ్యంతో ఆయన హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మధ్యలో సీఎం జగన్ నుంచి పిలుపు రావడంతో తాడేపల్లికి వెళ్లి ఆయన్ను కలసి వచ్చారు. దాదాపు వారం రోజుల గ్యాప్ తర్వాత ఆయన ఈరోజు ఒంగోలుకి వచ్చారు. హైదరాబాద్, అమరావతి వెళ్లినప్పుడు తిరిగి ఆయన ఒంగోలుకు వచ్చేటప్పుడు పెద్దగా హడావిడి ఉండేది కాదు, కానీ ఇప్పుడు ఆయన రైలు దిగి బయటకు వచ్చే సమయంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు వచ్చి నినాదాలు చేశారు. ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆ వీడియోలకు జై బాలయ్య సాంగ్ కలిపి సోషల్ మీడియాలో పెట్టుకున్నారు. బాలినేని అధికారిక ఫేస్ బుక్ పేజీలో కూడా ఈ వీడియో కనపడటం విశేషం. బాలినేని ఒంగోలు ఎంట్రీ సమయంలో వందలమంది కార్యకర్తలు రైల్వే స్టేషన్ కి వచ్చినా ఎక్కడా పార్టీ జెండా కానీ, కండువా కానీ కనపడలేదు. అందరూ ఆయనకోసం పుష్పగుచ్ఛాలు తెచ్చి ఇచ్చారు. కారు వరకు వచ్చి జిందాబాద్ లు కొట్టారు. జై బాలినేని అన్నారే కానీ, జై జగన్ అనే నినాదాలు వినిపించకపోవడం విశేషం. ఇటీవల పార్టీ కోఆర్డినేటర్ పదవికి బాలినేని రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయమై జగన్ పిలిపించుకుని బుజ్జగించినా ఆయన మాట వినలేదు. ఆ తర్వాత ఆయన తొలిసారి జిల్లాకు వచ్చారు. దీంతో బాలినేని అభిమానులు పెద్ద ఎత్తున రైల్వే స్టేషన్ కు వెళ్లి ఆయనకు స్వాగతం పలికారు. ఒకరకంగా పార్టీకి ఆయన దూరమవుతున్నారనే వార్తలకు ఈ ఘన స్వాగతం బలం చేకూర్చినట్టవుతోంది. బాలినేని వైసీపీలో ఉండాలనుకుంటే జగన్ మాటలకు కచ్చితంగా గౌరవం ఇచ్చేవారేమో. కానీ ఆయన కోఆర్డినేటర్ పదవి తనకు వద్దంటే వద్దని చెబుతున్నారు, తాను కేవలం నియోజకవర్గానికే పరిమితం అవుతానంటున్నారు. జిల్లాలో ఇటీవల మార్కాపురం సభలో జరిగిన అవమానంతో బాలినేని బాగా హర్ట్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు ఇటీవల జిల్లాలో జరిగిన డీఎస్పీల నియామకం విషయంలో కూడా ఆయన ఆగ్రహంతో ఉన్నారట. ఇటీవల తాడేపల్లి వెళ్లిన సందర్భంలో కూడా ఆయన పోలీస్ నియామకాలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. తనకు మంత్రి పదవి లేకపోయినా జిల్లాలో తన హవా ఉంటుందని గతంలో అధిష్టానం చెప్పిందని, కానీ ఇప్పుడు పోలీస్ల బదిలీల విషయంలో కూడా తన మాట చెల్లుబాటు కాకపోవడం ఏంటని ఉన్నతాధికారుల్ని ఆయన నిలదీశారని అంటున్నారు. కాంగ్రెస్ తరపున ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలు అందుకున్న బాలినేని, వైసీపీలో చేరిన తర్వాత తొలిసారి బై ఎలక్షన్లలో విజయం సాధించారు. 2014లో ఓడిపోయినా, తిరిగి 2019లో ఎమ్మెల్యేగా గెలిచి జగన్ మంత్రి వర్గంలో పదవి దక్కించుకున్నారు. రెండో దఫా ఆ పదవి పోయినా ఆయన హవా తగ్గలేదు. కానీ రాను రాను బాలినేని వ్యవహారంలో మార్పు వచ్చింది. మార్కాపురం సభ విషయంలో ఆయన వాహనాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్ర అవమానంగా భావించారు. అప్పటికే ఆయన జనసేనతో టచ్ లో ఉన్నారనే వార్తలు గుప్పుమన్నాయి. ఇటీవల జనసేన ప్రకాశం జిల్లా నేతలు కూడా బాలినేని వస్తే తమకేం అభ్యంతరం లేదని చెప్పారు. ఈ వార్తలన్నీ కలకలం రేపుతున్న సమయంలోనే బాలినేని ట్రైన్ లో ఒంగోలుకి వచ్చిన తర్వాత ఆయన అభిమానులు ఘన స్వాగతం పలకడం మరింత సంచలనంగా మారింది. ఇంతకీ బాలినేని వైసీపీ విషయంలో ఎవరూ ఊహించని నిర్ణయం తీసుకుంటారా లేదా అనేది ముందు ముందు తేలిపోతుంది.

## తెలంగాణలో బజరంగ్‌దళ్ సెగలు

**బెంగళూరు :**

కర్ణాటకలో కాంగ్రెస్ మేనిఫెస్టో సెగ తెలంగాణకు తాకింది. బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీపై ఇప్పటికే కర్ణాటకలో బీజేపీ భగ్గుమంటోంది. ఏకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీయే బహిరంగ సభల్లో నినాదాలు చేయించారు. కర్ణాటకలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయంపై తెలంగాణలో బజరంగ్‌దళ్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ ఆఫీస్‌ల ముందు హనుమాన్ చాలిసా పఠనానికి సిద్ధమయ్యారు. ఇది తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. హైదరాబాద్ గాంధీ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. బజరంగ్ దళ్‌ను అవమానించారంటూ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ముట్టడికి ఆ సంస్థ కార్యకర్తలు యత్నించారు. ముందుగానే అక్కడకు చేరుకున్న పోలీసులు వారి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ముట్టడికి వచ్చిన వారందర్నీ అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తాము అధికారంలోకి వస్తే బజరంగ్ దళ్‌ను నిషేధిస్తామని కర్నాటకలో కాంగ్రెస్ ప్రకటించడంపై బజరంగ్ దళ్ భగ్గుమంటోంది. ఇప్పటికే హనుమాన్ చాలీసాతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌పై నిరసన తెలుపుతున్న బజరంగ్ దళ్ హైదరాబాద్‌లోనూ ఆందోళనకు సిద్ధమవుతోంది. కాంగ్రెస్ తీరుకు నిరసనగా గాంధీ భవన్ ఎదుట హనుమాన్ చాలీసా పఠించాలని బజరంగ్ దళ్ నిర్ణయించింది. మరో వైపు ప్రియాంకా గాంధీ సభ ఏర్పాట్లపై చర్చించేందుకు గాంధీ భవన్‌లో పీసీసీ నేతలు సమావేశమవుతున్నారు. ఈ క్రమంలో ఉదయం 11.30 గంటలకు గాంధీ భవన్‌కు వస్తామని బజరంగ్ దళ్ కార్యకర్తలు ప్రకటించారు. మరో వైపు ఉద్రిక్తతను నివారించేందుకు భారీ సంఖ్యలో పోలీసులు గాంధీ భవన్ దగ్గరకు వచ్చారు.

**ఖమ్మంలోనూ ఉద్రిక్తత..**

ఖమ్మం జిల్లా కేంద్రంలోనూ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బజరంగ్ దళ్ కార్యకర్తలు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడించే యత్నం చేశారు. తమ సంస్థను నిషేధిస్తామన్న కాంగ్రెస్ తీరుపై బజరంగ్ దళ్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అయితే, కార్యాలయం ముట్టడికి వచ్చిన బజరంగ్ దళ్ కార్యకర్తలను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నాయి. దాంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఇరువర్గాల నినాదాలతో ఆ ప్రాంతం అట్టుడుకి పోయిందినిజామాబాద్‌లో కూడా బజరంగ్ దళ్ కార్యకర్తలు, బీజేపీ శ్రేణులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాయి. నగరంలోని కాంగ్రెస్ నేతల ఇళ్లు, కార్యాలయాల ముందు హనుమాన్ ఛాలీసా చదవాలని పిలుపునిచ్చారు. దీంతో ముందుగానే పోలీసులు అలెర్ట్ అయ్యారు. ముఖ్యమైన నేతలందర్నీ హౌస్ అరెస్టు చేశారు. మరి కొందరి స్పాట్‌లో అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన బీజేపీ నేతలు వెనక్కి తగ్గలేదు. రోడ్డుపైనే బైఠాయించి హనుమాన్ ఛాలీసా పారాయణం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎదుట శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు బీజేపీ లీడర్లు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పోలీస్ స్టేషన్ ఎదుట బిజెపి నాయకులు హనుమాన్ చాలీసా పఠిస్తూ నిరసన వ్యక్తం చేశారు. జగిత్యాలలో కూడా ఉద్రిక్తత పరిస్థితులు కనిపించాయి. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ముందు హనుమాన్ చాలీసా పఠించేందుకు బీజేపీ యత్నించింది. వారిని పోలీసులు అడ్డుకొన్నారు. ఈ సందర్భంగా పోలీసులకు బీజేపీ కార్యకర్తలకు తోపులాట జరిగింది.

## ముగ్గురి ప్రాణాలు తీసిన సెల్ఫీ సరదా

**మెదక్ :**

సెల్ఫీ సరదా ముగ్గురి ప్రాణాలు తీసింది. మూడేళ్ల బాలుడు సహా ఇద్దరు యువకులు చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోయారు. గురువారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూరు వద్ద ఈ విషాదకర ఘటన జరిగింది. హైదరాబాద్ లోని యాకుత్ పురాకు చెందిన షేక్ కైసర్, అతని అన్న కొడుకు మూడేళ్ల షేక్ ముస్తఫా, సమీప బంధువు జగద్గిరిగుట్టకు చెందిన మహమ్మద్ సోహెల్(17) గురువారం సిద్దిపేటకు వెళ్లారు. సిద్దిపేట లోని దుద్దెడలో జరుగుతున్న ఫంక్షన్ లో పాల్గొనేందుకు కుటుంబసభ్యులతో కలిసి గజ్వేల్ మండలం మక్తమాసాన్ పల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో గురువారం పగటి సమయంలో వారు వర్గల్ మండలం నెంటూరు సామల చెరువు సమీపంలో ఉన్న బంధువుల పొలానికి వెళ్లారు. పొలం వద్ద నుండి సమీపంలోని సామల చెరువుకు వెళ్లి సెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించారు. సెల్ఫీలు తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు మూడేళ్ల ముస్తఫా జారి చెరువులో ఉన్న గుంతలో పడిపోయాడు. అతడిని కాపాడేందుకు సోహెల్ గుంతలో దిగాడు, వారిని రక్షించాలని ఖైసర్ గుంతలో దిగాడు. ఎవరికీ ఈత రాకపోవడంతో బాలుడితో పాటు వారిద్దరు కూడా ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని చెరువులో నుండి ముస్తఫాను బయటకు తీసి చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు స్థానికుల సహాయంతో చెరువు నుండి ఖైసర్, సోహెల్ మృతదేహాలను వెలికి తీశారు. మృతుడు ఖైసర్ కు భార్య, 3 నెలల కూతురు ఉన్నారని బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. అప్పటి దాకా ఆడుతూ కళ్ల ముందు సంతోషంగా గడిపిన మూడేళ్ల బాలుడు ముస్తఫా నీటిలో మునిగి విగత జీవిగా మారతడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ జిల్లా డిండి జలాశయం వద్ద విషాదం చోటుచేసుకుంది. 2021 అక్టోబర్ 17వ తేదీన సెల్ఫీ తీసుకోవాలనే సరదా ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. జలాశయం వద్ద సెల్ఫీ దిగేందుకు వెళ్లి ఇద్దరు యువకులు ప్రమాదవశాత్తు జలాశయంలో పడిపోయి మృతి చెందారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్?కు చెందిన సాగర్, ప్రవీణ్?శ్రీశైలం దేవాలయం దర్శనానికి కలిసి వెళ్లారు. దర్శనం అనంతరం తిరిగి వస్తూ డిండి జలాశయం వద్ద కాసేపు కాలక్షేపం చేద్దామనే ఉద్దేశంతో ఆగారు. అక్కడ దృశ్యాలను చరవాణీలో బంధించి సెల్ఫీలు తీసుకుంటున్నారు. సెల్ఫీ దిగుతుండగా కాలు జారి ఇద్దరు యువకులు జలాశయంలో పడిపోయారు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. జలాశయాల వద్ద అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలోని అనంతప నాయుడు కండ్రిగ సమీపంలోని బుగ్గానకట్ట నదిలో చెర్లోకండ్రిగ గ్రామానికి చెందిన సంతోష్ అనే ఇంటర్మీడియట్ విద్యార్థి గల్లంతు అయ్యాడు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న బుగ్గ ప్రవాహంలో శనివారం స్నేహితులతో కలిసి స్నానానికి దిగిన సంతోష్ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. కానీ గల్లంతైన సంతోష్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.

## బిజెపి కార్యాలయం వద్ద భారీగా మోహరించిన పోలీసులు

**ఖమ్మం**

కర్ణాటకలో ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ బజరంగ్దళ్ ను నిషేధిస్తామన్న మేనిఫెస్టోతో వివాదం చెలరేగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాల వద్ద హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని నిర్ణయించారు. దీంతో బిజెపి నాయకులు జైశ్రీరామ్ జై భజరంగ్ బలి అనే నినాదాలు చేస్తూ కాంగ్రెస్ కార్యాలయాలకు వద్దకు బయలు దేరారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. నిరసనకారులు కాంగ్రెస్ హటావో దేశ్ కి బచావో అనే నినాదాలు చేశారు. బిజెపి కార్యాలయ ప్రాంగణం మొత్తం ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది.

## కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దహనం

**భద్రాద్రి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రగుండ మండలం పోకలగూడెం గ్రామంలో ఈరోజు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసారు. కర్ణాటక రాష్ట్రం లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో “కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా తో పాటుగా బజరంగ్దళ్ ని కూడా నిషేధిస్తాం” అని వివాదాస్పద వాగ్దానం చేసింది, అంటే బజరంగ్దళ్ ని ఒక ముస్లిం తీవ్రవాద సంస్థతో పోల్చటం కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం, కాంగ్రెస్ పార్టీ ఇలా ప్రకటించడంతో ఆ పార్టీ హిందువులకు పూర్తిగా విరుద్ధమైనదని స్పష్టంగా అర్థం అవుతుంది, అలాగే దేశం కోసం పనిచేసే బజరంగ్దళ్ నిషేధిస్తాం అనడం వారి యొక్క అవివేకానికి నిదర్శనమని, ఈ ఘటనని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ తీవ్రంగా ఖండిస్తున్నాయనీ దీనికి నిరసనగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనాలకు భజరంగ్దళ్ పిలుపునిచ్చిందని దానిలో భాగంగా చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలియజేయడం జరిగిందని విశ్వహిందూ పరిషత్ చంద్రుగొండ మండల అధ్యక్షులు కుక్కడపు రామారావు తెలిపారు, ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ప్రఖండ కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా సంఘటన కార్యదర్శి సిహెచ్ లక్ష్మయ్య, జిల్లా ధర్మప్రసార్ ప్రముఖ్ రాయల చందర్రావు మరియు ప్రఖండ కమిటీ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటవీ అధికారి మృతి

**నెల్లూరు**



నెల్లూరు జిల్ల సైదాపురం మండలం తుమ్మల తలుపూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు ఢీ కొని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుధాకర్ మృతి చెందాడు. మృతునిది నెల్లూరు రూరల్ మండలం చేముడుగుంట ప్రాంతం. తుమ్మల తలుపూరు ఫారెస్ట్ బీట్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సుధాకర్ తుమ్మలతలుపూరు మలుపు వద్ద బైక్ పై వస్తుండగా బస్సు ఢీ కొంది. సుధాకర్ కు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం పొదలకూరు కు తరలించగా మార్గ మధ్యంలో నే మృతి చెందాడు.

## బీజేపీ ధర్నా

**ఉదయగిరి**

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర బిజెపి నేతలు ధర్నాకు దిగారు. వర్షం కు రంగు మారిన శనగలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి. రైతులు ఆత్మహత్యలు ఆపాలంటే శనగల్ కొనుగోలు చేయాలని అన్నారు. మంత్రి, కలక్టర్ స్పందించినా మార్కెట్ అధికారులు రైతులపై కనికరం చూపించడం లేదని అన్నారు. కలిగిరి, కొండాపురం మండలాల్లో రైతులు 2050 ఎకరాల్లో పండించిన 1050 కింటాలు శనగలు మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలకు ఎక్కువ భాగం రంగు మారాయి. మార్క్ ఫెడ్ అధికారులు రంగు మారిన సెనగలు కొనలేమని తెగేసి చెప్పారు. బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కాలం బుజ్జి రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించారు. అకాల వర్షాల కారణంగా రంగు మారిన పచ్చిశనగలను ప్రభుత్వం నిర్దేశించిన 5350 రూపాయల మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయకపోతే జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమరెడ్డి, బిజెపి ఉదయగిరి నియోజకవర్గం కన్వీనర్ రంగారావు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రావు, మండల కన్వీనర్ చంద్రమౌళి, బిజెపి నాయకులు మాల్యాద్రి, హరిరాజ గోపాల్ రెడ్డి, రోశయ్య, చంద్ర తదితరులు పాల్గొన్నారు

## రామచంద్రపురం సమీపంలో ట్రాక్టర్ బోల్తా

**తిరుపతి**

నెత్త కుప్పం సమీపంలో మామిడికాయల లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ఘటనలో ఇద్దరు మృతి చెందారు. నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. మృతులు విద్య శ్రీ(25), ఎర్రబ్బ (45). మృతులు వడమాల పేట మండలం అబ్బీ కండ్రిగకు చెందినవారుగా గుర్తించారు. మామిడికాయల లోడ్ తిరుపతి మార్కెట్ కి తీసుకుపోతున్న మార్గ మద్యంలో ఘాట్ రోడ్డులో ట్రాక్టర్ పికప్ తగ్గిపోవడంతో ప్రమాదానికి కారణం అయింది.

# మహిళలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**జగిత్యాల:**

:మహిళలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు..శుక్రవారంజగిత్యాల పట్టణంలోని 15వ వార్డు శంకులపల్లిలో పట్టణ మహిళ సంఘల (మెప్మా) ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా, రైతు పక్షపాతి ప్రభుత్వం బి అర్ ఎస్...గతంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాల పట్టణంలోని శంకులపల్లి లో మొట్ట మొదటి సారిగా పట్టణ మహిళా సంఘాల (మెప్మా) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.గత సంవత్సరం 20 కోట్ల వరకు కమిషన్ ద్వారా సొసైటీ, మెప్మా, సర్ఫ్ ఆదాయం పొందాయిన్నారు. మహిళల అభ్యున్నతి కోసం, ఆర్థిక అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుంది .విద్య,వైద్యం, వ్యవసాయం,విద్యుత్ లో తెలంగాణ విజయం సాధించిందన్నారు.తెలంగాణ లో ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత రైతుల జీవన విధానం లో మార్పు వచ్చిందన్నారు. 24 గంటల నాణ్యమైన కరెంట్ తో రైతులు వ్యవసాయం, అనుబంధ రంగాల లో విజయం సాధిస్తున్నారు..రైతు ఏ కారణం తో మరణించిన రైతు భీమా ద్వారా 5 లక్షల పరిహారం కుటుంబానికి కొండంత భరోసా నిచ్చిందన్నారు..గతంలో నియోజకవర్గం లో 23 వేల ఎకరాలలో సాగు చేస్తే నేడు 64 ఎకరాలలో సాగు పెరగడం ముఖ్యమంత్రి పని తీరుకు నిదర్శనం అన్నారు.జగిత్యాల నియోజక వర్గం లో మిషన్ కాకతీయ లో 172 చెరువులు భాగు చేసుకున్నామని ,దేశంలో వరి ధాన్యం దిగుబడి లో అగ్రస్థానం లో తెలంగాణ అన్నారు..ప్రతి పక్ష నాయకుల అసత్య ప్రచారాలు నమ్మవద్దు వారు అధికారంలో ఉన్నపుడు రైతులకు ఎం చేశారో చెప్పాలని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో 480 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుం టుందని, డీజిల్,పెట్రోల్, గ్యాస్,మోటార్ లకు మీటర్ లు,వ్యవసాయ వ్యతిరేక చట్టం ద్వారా రైతులకు చాలా నష్టం జరిగిందన్నారు..జగిత్యాల నలు వైపులా కూరగాయల మార్కెట్ ల అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఏఎంసీ చైర్మన్ నక్కల రాధా రవీందర్ రెడ్డి ,కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్ ,కూతురు రాజేష్ మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు గిరి,ఉప అధ్యక్షులు ఏనుగులరాజు, అడ్వకేట్ లు ఎర్ర నర్సయ్య,రామిడి జగన్,నాయకులుచిత్తరిరమేష్,సాగర్, రాజు, మల్లయ్య, పాపయ్య,శేకర్, రాజు,నీలి గంగాధర్, సాగర్, మెప్మ టీఎంసీ రజిత, ఆర్పీ లావణ్య, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిత్యం భగవంతుని నామస్మరణ చేస్తూ ఉండాలి

**తిరుపతి**



ఘనంగా మహా అద్భుతంగా శ్రీ తాతయ్య గుంట గంగమ్మ కు మహా కుంభాభిషేకం లో భాగంగా 5 వ రోజు అమ్మవారి విగ్రహ పున: ప్రతిష్ట, కలశ ప్రతిష్ట నిర్వహించి సర్వ దర్శన భాగ్యం భక్తులకు కల్పించిన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజేయేంద్ర సరస్వతి స్వామి వారు.తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి విగ్రహ పున: ప్రతిష్ట మహా కుంభాబిషేకం కార్యక్రమంలో భాగంగాశుక్రవారం ఉదయం శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయం చేరుకున్న కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజేయేంద్ర సరస్వతి స్వామి వారికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీమతి ఆర్. కె.రోజా,స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. పీఠాధిపతి ముందుగా యజ్ఞ శాలలో నిర్వహించే హోమం కార్య కమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గర్భాలయం లో గంగమ్మ తల్లి విగ్రహ పున: ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గర్భాలయం శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభ సమర్పణ కార్యక్రమా లు నిర్వహించారు.ఈ సందర్భంగా పీఠాధిపతి భక్తులనుద్దశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అలయాలు పున : నిర్మాణాలు చేపట్టి కుంభాభిషేకాలు నిర్వహించాలని అప్పుడే గ్రామం,జిల్లా, రాష్టం, దేశం సుభిక్షంగా ఉంటుందని చూచించారు. గంగ పురస్కారాలు సందర్భంగా తిరుపతి లో గంగమ్మ తల్లికి మహా కుంభాభిషేకం నిర్వహించడం శుభ సూచకమని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం భవంతుని జపిస్తూ ఉండాలని, అందరూ మంచి సంకల్పం కలిగి ఉండాలి అది మీకు సమాజానికి మంచిగా ఉపయోగపడుతుందన్నారు.

కుంభాభిషేకం ముఖ్య ఉద్దేశం గురించి 18వ శతాబ్దంలో కంచి కామాక్షమ్మ ఆలయంలో తెలుగులో ఇలా రాసి ఉంది “కుంబాభిషేకం చేసి న సకల జనులు సంతోషించెదరు “ అని రాసి ఉంది,తిరుపతి లో గంగమ్మకు కుంభాబిషేకం చేశారు తిరుపతి ప్రజలందరూ సంతోషంగా వున్నారు.దేశంలో ఉండే తీర్థా క్షేత్రాలను మంచిగా శుభ్రంగా అందంగా ఉండే డానికి సకల జనులు సహకరిం చాలన్నారు. గ్రామాలలో ఉన్న ఆలయాలలో ధూప దీప నైవేద్యాలు , కుంభాభిషేకాలు , హోమాలు చేయడం వల్ల పుష్కలంగా వర్షాలు కురుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష,ఉప మేయర్ భూమన అభినయ రెడ్డి,ఆలయ ఈఓ ముని కృష్ణయ్య, ఆలయ ఛైర్మన్ శ్రీ కట్టా గోపి యాదవ్, ధర్మకర్తల మండలి టి. వెంకటేశ్వరరావు, యం. హరినాథ్ రెడ్డి, టి. రమణమ్మ, , పి. ధన శేఖర్, వి. కృష్ణమ్మ, వి. గీత, యన్. భారతి , స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ పీఎస్సీ మరో ఇద్దరు అరెస్ట్

**హైదరాబాద్ :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసులో మరో ఇద్దర్ని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న డాక్యా నాయక్ నుంచి పేపర్ కొనుగోలు చేసిన కోస్గి భగవంత్ కుమార్, కోస్గి రవి కుమార్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. వీళ్ల అరెస్టుతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య 22కు చేరింది. వికారాబాద్ ఎంపీడీవో ఆఫీస్‌లో కోస్గి భగవంత్ పని చేస్తున్నాడు. తన తమ్ముడు రవి కుమార్ కోసం ఏఈ పేపర్ కొన్నట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. డాక్యా నాయక్ బ్యాంకు అకౌంట్లు పరిశీలించినప్పుడు ఇసలు విషయం వెలుగులోకి వచ్చింది. భగవంత్‌కు డాక్యా నాయక్ మధ్య రెండు లక్షల రూపాయల ట్రాన్స్‌ఫర్ అయినట్టు కనిపెట్టారు. దీంతో భగవంత్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. తన తమ్ముడు రవి కోసమే ఏఈ పేపర్ కొన్నట్టు భగవంత్ చెప్పడంతో రవి కుమార్‌ను కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరింత మంది అనుమానితులను ప్రశ్నించాలని సిట్ భావిస్తోంది. డాక్యా నాయక్ ఇతర నిందితుల బ్యాంకు అకౌంట్లు సెల్‌ఫోన్ డాటా ఆధారంగా మరిన్ని వివరాలు రాబట్టే ప్రయత్నాల్లో ఉన్నారు. నిందితుల మధ్య ఇప్పటి వరకు 33.4 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్టు అధికారులు గుర్తించారు. ఈ మొత్తాన్ని డాక్యానాయక్‌కు అందించినట్టు వెల్లడైంది. కొందరు నేరుగా నగదు ఇస్తే మరికొందరు ఆన్‌లైన్ టాన్సాక్షన్స్ చేసినట్టు నిర్ధారించారు. కేసులో పూర్తి వివరాలు ఒక్కసారి పరిశీలిస్తే... ప్రధాన నిందితుడైన ప్రవీణ్ కుమార్‌కు 16 లక్షలు రూపాయలు అందాయి. అతను ఏఈ పేపర్‌ను రేణుకా రాథోడ్‌కు అమ్మాడు. సోదరుడు రాజేశ్వర్ కోసం దీన్ని కొనుగోలు చేసింది. తర్వాత రాజేశ్వర్, డాక్యా నాయక్ కలిసి ఆ పేపర్‌ను మరో ఐదుగురికి బేరం పెట్టారు. ఈ ఐదుగురిలో నిలేశ్ నాయక్ 4.95 లక్షలు, గోపాల్ నాయక్ 8 లక్షలు, ప్రశాంత్ రెడ్డి 7.5 లక్షలు, రాజేంద్రకుమార్ 5 లక్షలు, వెంకట జనార్దన్ 1.95 లక్షలు ఇలా 27.4 లక్షలు ముట్టజెప్పారు. ఇందులో పది లక్షలు ప్రవీణ్‌కు ఇచ్చారు. డీఏవో పేపర్ ను ఖమ్మంలో ఉంటున్న సాయి లౌకిక్, సాయిసుస్మితకు ఆరు లక్షలకు అమ్మాడు ప్రవీణ్. దీంతో రెండు పేపర్లు అమ్మినందుకు ప్రవీణ్‌కు 16 లక్షలు వచ్చాయి. డాక్యానాయక్, రాజేశ్వర్‌కు 17.4 లక్షలు వచ్చినట్టు సిట్ అధికారులు తేల్చారు. వచ్చిన డబ్బులతో రాజేశ్వర్ కొన్ని కాంట్రాక్ట్ పనులు చేశాడని సిట్ అధికారులు కోర్టుకు తెలియజేశారు. మన్నూర్‌పల్లి తండాలో వీధిలైట్లు ఫిట్ చేయడం, డ్రైనేజీ పనులు పూర్తి చేశాడు. 4.5 లక్షలతో అప్పులు తీర్చాడు. మిగతా ఇద్దరు నిందితులు ప్రవీణ్, డాక్యా నాయక్ మాత్రం తమ అమౌంట్‌ను బ్యాంకులోనే ఉంచుకున్నారు. ప్రవీణ్ తన దగ్గర బంధువుకు అప్పుగా కొంత మొత్తాన్ని ఇచ్చినట్టు నివేదికలో పేర్కొన్నారు. మరో నిందితుడి రాజశేఖర్‌రెడ్డి కేసులో చాలా భిన్నైందని సిట్ అధికారులు పేర్కొన్నారు. బావ కళ్లల్లో ఆనందం కోసం గ్రూప్ 1 పేపర్‌ను ఉచితంగా ఇచ్చినట్టు దర్యాప్తులో తేలింది. ఆయనతోపాటు టీఎస్‌పీఎస్సీలో ఉద్యోగి అయిన షమీమ్‌కు కూడా ఫ్రీగానే పేపర్ ఇచ్చాడు. ప్రవీణ్ కూడా గ్రూప్ 1 పేపర్‌ను సురేష్, రమేష్‌కు ఉచితంగా ఇచ్చారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన

**పెందుర్తి**

పెందుర్తి 93 వార్డులో పలు అభివృద్ధి పనులకు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ శంకుస్థాపన చేసారు. సాయి మాధవ్ నగర్ శ్రీనివాస్ నగర్, ఆర్టీసీ డిపో బాలాజీ గార్డెన్స్ సుమారుగా ఒక కోటి 30 లక్షల సిసి రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన సాగిస్తున్నారు ఎప్పుడు దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామ వాలంటీర్ వ్యవస్థ సచివాలయం వ్యవస్థ తీసుకొచ్చి సంక్షేమ పథకాలు ప్రజల వద్దకే చేరే విధంగా నేరుగా మహిళలు ఖాతాలోనే జమ చేస్తున్నారు సంక్షేమ పథకంలో అమలు చేయడంలో అవినీతి ఎక్కడ జరగలేదు అలాగే లబ్ధిదారులు ఎవరికి కూడా ఒక రూపాయి లంచం కూడా ఇవ్వకుండా నేరుగా వారి ఖాతాలోనే జమ అవుతున్నాయని అన్నారు.

## రైతుకు మద్దతుధర కల్పించాలి

**రామచంద్రపురం**

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు భరోసా కల్పించి అండగా నిలవడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. వేగాయమ్మ పేట గ్రామ శివారులో నష్టపోయిన రైతులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికార వైసీపీ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుకు మద్దతు ధర కల్పించాలంటూ డిమాండ్ చేశారు .
రాష్ట్రంలో నిర్లక్ష్య ధోరణిలో పరిపాలన జరుగుతుంది రైతన్నలపై చిన్న చూపు సరికాదు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు..
ఈ సందర్భంగా స్థానిక మంత్రి వేణు పై విమర్శలు కురిపించారు ప్రతిపక్ష పార్టీపై విరిచుకిపడటం కంటే ముందు కష్టాలలో ఉన్న కౌలు రైతులను ఆదుకోవాలని రైతులు సమస్యల పట్టించుకోవడం మానేసి ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకోవడమే సరిపోతుంది అంటూ విమర్శించారు

## వైభవంగా పత్ర పుష్పయాగం

**తిరుపతి**

తిరుపతి శ్రీ కపిలేశ్వరాలయంలో శుక్రవారం పత్రపుష్పయాగం వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, అభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారు, శ్రీ కామక్షి అమ్మవారి ఉత్సవర్లకు నవ కలశ స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పంచామృతాభిషేకం, చెరుకు రసం, కొబ్బరినీళ్ళు, విబూది, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పత్ర పుష్పయాగ మహోత్సవం జరిగింది. ఇందులో చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, జాజి, రోజా, తామర, మల్లి, వృక్షి, కనకాంబరంలతో పాటు బిల్వ పత్రం, తులసి, పన్నీరు ఆకులతో స్వామి, అమ్మవార్లకు పత్ర పుష్ప యాగం నిర్వహించారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుల నుండి దాతలు 3 టన్నులు పుష్పాలు, పత్రాలు విరాళంగా అందించారు. ఇందులో 12 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలు ఉన్నాయి. ఆలయంలో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్ర పుష్పయాగం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ భూపతి పాల్గొన్నారు.

## ముగిసిన వెంగమాంబ జయంతి ఉత్సవాలు

**తిరుపతి:**

తిరుపతిలో రెండు రోజులపాటు జరిగిన భక్త కవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 293వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విగ్రహానికి టీటీడీ అధికారులు ఉదయం పుష్పాంజలి సమర్పించారు. అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు మధుసూదన రావు బృందం సంగీత సభ జరిగింది. ఉదయం 11.30 గంటలకు చంద్ర శేఖర్ భాగవతార్ హరికథ గానం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ఎస్వీ సంగీత నృత కళాశాల ఆధ్యాపకులచే నృత్య కార్యక్రమం జరుగనుంది.తరిగొండలో తరిగొండ శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి ఆలయంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆ తరువాత సంగీత, హరికథ కార్యక్రమాలు నిర్వహించారు.

## వైకాపాలో చేరిన మాజీ జడ్పీ ఛైర్మన్

**అమరావతి**

సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నెల్లూరు మాజీ జెడ్పీ ఛైర్మన్, టీడీపీ నేత బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి చేరారు. బొమ్మిరెడ్డితో పాటు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్, టీడీపీ నేత ఇందూరు వెంకటరమణా రెడ్డి వైఎస్ఆర్సీపీలో చేరారు. ఎమ్మెల్యేలు మేకపాటి విక్రమ్ రెడ్డి, వరప్రసాద్, వైఎస్సార్సీపీ వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్కుమార్రెడ్డి హజరయ్యారు.

# ఉగ్రరూపం ఆడియన్స్‌ను ఆకట్టుకుందా?




ఒకప్పుడు కామెడీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన అల్లరి నరేష్ కొన్నాళ్లుగా రూటు మార్చారు. కొన్నాళ్ల క్రితం 'నాంది'తో సీరియస్ సబ్జెక్ట్ ట్రై చేసి బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ఇప్పుడు అదే సినిమా డైరెక్టర్ విజయ్ కనకమేడలతో కలిసి 'ఉగ్రం' అనే సినిమాతో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. హ్యూమన్ ట్రాఫికింగ్ లాంటి సీరియస్ సబ్జెక్టుతో అల్లరి నరేష్ ఇప్పటివరకు చేయని యాక్షన్ సీక్వెన్స్‌లతో 'ఉగ్రం' తెరకెక్కింది. మరి ఈ సినిమా ఎలా ఉంది? ప్రేక్షకులను ఆకట్టుకుందా?

కథ: శివ కుమార్ (అల్లరి నరేష్) సిన్సియర్ పోలీసాఫీసర్. ఒకరోజు భార్య అపర్ణ (మిర్నా మీనన్), కూతురుతో కలిసి కారులో వెళ్తూ ఉండగా యాక్సిడెంట్ అవుతుంది. భార్య, కూతురు ఇద్దరినీ హాస్పిటల్‌లో జాయిన్ చేస్తాడు. తర్వాత రోజు శివ హాస్పిటల్‌కు ఎవరినీ తీసుకురాలేదని, అక్కడున్న డాక్టర్లు చెప్తారు. యాక్సిడెంట్‌లో శివ తలకు దెబ్బ తగలడం కారణంగా తనకు డిమెన్షియా అనే వ్యాధి వచ్చిందని, అందుకే భార్య, కూతురిని తీసుకురాకపోయినా అలా ఊహించుకున్నాడని డాక్టర్ (ఇంద్రజ) చెబుతుంది. హాస్పిటల్‌కు తీసుకురాకపోతే అపర్ణ, తన కూతురు ఏమయ్యారు? సిటీలో వరుసగా వెలుగు చూస్తున్న మిస్సింగ్ కేసులకు వీరికి సంబంధం ఏంటి? ఇవన్నీ తెలియాలంటే ఉగ్రం చూడాల్సిందే.

విశ్లేషణ: 'నాంది'తో విజయ్ కనకమేడల టాలీవుడ్‌లో గుర్తుండిపోయే ఎంట్రీ ఇచ్చారు. అల్లరి నరేష్ ఇమేజ్ మారడానికి కూడా 'నాంది' చాలా ఉపయోగపడింది. మళ్లీ వీరి కలయికలో సినిమా అనగానే ఆడియన్స్‌లో ఆసక్తి కలిగింది. సినిమా చాలా ఇంట్రస్టింగ్‌గా స్టార్ట్ అవుతుంది. మొదటి సీన్ నుంచే దర్శకుడు విజయ్ పూర్తిగా కథలోకి వెళ్లిపోయాడు. అయితే అల్లరి నరేష్‌కు డిమెన్షియా అని తెలిసి కథ ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లాక సినిమా గాడి తప్పుతుంది. ఇన్వెస్టిగేషన్ పార్ట్ ఎంత ఆసక్తికరంగా సాగుతుందో, లవ్ ట్రాక్, ఫ్లాష్ బ్యాక్, పాటలు అనాసక్తికరంగా ఉంటాయి. ఉగ్రంలో యాక్షన్ సీక్వెన్స్‌లు కూడా చాలా ఓవర్ ది బోర్డ్ ఉన్నాయి. అయితే వాటిని కన్విన్సింగ్‌గా తీయడంలో విజయ్ సక్సెస్ అయ్యారు. యాక్షన్ ఎపిసోడ్స్ గూస్ బంప్స్ తెప్పించడం మాత్రం ఖాయం. స్టార్టింగ్‌లో నైట్ ఎఫెక్ట్‌లో వచ్చే ఫైట్, ఇంటర్వెల్ రెయిన్ ఫైట్, సెకండాఫ్‌లో హిజ్రాలతో ఫైట్... ఇలా స్క్రీన్ మీద యాక్షన్ ఎపిసోడ్ వచ్చిన ప్రతిసారీ ఆడియన్స్ సీట్ ఎడ్జ్‌కు వస్తారు. ఇక క్లైమ్యాక్స్ అయితే నెక్స్ట్ లెవల్ అని చెప్పాలి. అల్లరి నరేష్ విశ్వరూపం చూపించేశాడు. యాక్షన్ సీక్వెన్స్‌లను ఎఫెక్టివ్‌గా తీయగలనని విజయ్ కనకమేడల ప్రూవ్ చేసుకున్నారు. అయితే ఈ సినిమాలో కొన్ని మైనస్ పాయింట్లు కూడా ఉన్నాయి. నిజానికి ఈ కథకు పాటలు అవసరం లేదు. సెకండాఫ్‌లో సినిమా ఇంట్రస్టింగ్‌గా సాగుతున్న దశలో వచ్చే పాట కథ నుంచి డిస్‌కనెక్ట్ చేస్తుంది. లవ్ ట్రాక్, ఫ్యాష్‌బ్యాక్ ఎపిసోడ్లను ట్రిమ్ చేసి నిడివిని రెండు గంటలకు తెచ్చి ఉంటే మంచి యాక్షన్ ఎంటర్‌టైనర్ అయ్యేది. శ్రీచరణ్ పాకాల రీ-రికార్డింగ్ అద్భుతంగా ఇచ్చారు. యాక్షన్ ఎపిసోడ్స్‌ను వేరే లెవల్‌కు తీసుకెళ్లారు. క్లైమ్యాక్స్ ఫైట్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ సాంగ్ అయితే గూస్‌బంప్స స్టఫ్ అని చెప్పవచ్చు. జె.సిద్దార్థ్ సినిమాటోగ్రఫీ బాగుంది. ఈ సినిమా ఎక్కువగా రాత్రి వేళల్లోనే సాగుతుంది. లైటింగ్ విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. సాహూ గార్లపాటి, సురేష్ పెద్ది ఖర్చుకు వెనకాడకుండా సినిమాను నిర్మించారు. ఇక నటీనటుల విషయానికి వస్తే... అల్లరి నరేష్‌కు ఎస్ఐ శివ కుమార్ పూర్తిగా కొత్త పాత్ర. ఈ స్థాయి హీరోయిజం ఉన్న పాత్ర ఇంతవరకు నరేష్ చేయనేలేదు. కానీ ఈ సినిమాను పూర్తిగా భుజాలపై మోసింది నరేషే. ఒకరకంగా వన్ మ్యాన్ షో అని చెప్పవచ్చు. మిర్నా మీనన్ అపర్ణ పాత్రలో బాగా నటించింది. వీరి కూతురి పాత్ర పోషించిన బేబి ఊహ క్యూట్‌గా నటించింది. మిగతా నటులందరూ తమ పాత్రల పరిధి మేరకు మంచి ప్రదర్శన కనబరిచారుఓవరాల్‌గా చెప్పాలంటే... అల్లరి నరేష్ చేసిన మరో కొత్త తరహా ప్రయత్నం 'ఉగ్రం'. ఇలాంటి ఓవర్ ది బోర్డ్ హీరోయిజం సినిమాలు టాలీవుడ్‌కు కొత్త కాకపోవచ్చు కానీ అల్లరి నరేష్‌ను ఇలా చూడటం కొత్తగా ఉంటుంది. యాక్షన్ సినిమాలు ఇష్టపడే వారిని ఆకట్టుకుంటుంది.

# రామబాణం యావరేజ్ టాక్



జయాపజయాలతో సంబంధం లేకుండా ఫిక్స్‌డ్ మార్కెట్‌తో సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న హీరో గోపిచంద్. తన చివరి సినిమా 'పక్కా కమర్షియల్' నిరాశ పరిచింది. దీంతో తనకు అచ్చొచ్చిన ఫ్యామిలీ జానర్‌తో, రెండు సూపర్ హిట్లిచ్చిన డైరెక్టర్ శ్రీవాస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫ్యామిలీ సినిమాలను ఆకట్టుకునే విధంగా తీస్తే ప్రేక్షకులు ఆదరిస్తారని, రామబాణం కచ్చితంగా విజయం సాధిస్తుందని ప్రచారంలో నమ్మకం వ్యక్తం చేశారు. మరి ఆ నమ్మకం ఏ మేరకు నిజం అయింది? రామబాణం ఎలా ఉంది?కథ రఘుదేవ పురం అనే గ్రామంలో రాజారాం (జగపతి బాబు), అతని భార్య భువనేశ్వరి (ఖుష్బూ) ఆర్గానిక్ హోటల్ నడుపుతూ ఉంటాడు. అతని తమ్ముడు విక్కీ (గోపీచంద్). చిన్నప్పుడే అన్నయ్యతో గొడవ పెట్టుకుని విక్కీ ఊరు వదిలి పారిపోతాడు. కోల్ కతాలో పెద్ద డాన్ గా ఎదుగుతాడు. అక్కడే భైరవి (డింపుల్ హయతి) ప్రేమలో పడతాడు. కానీ కుటుంబం ఉంటేనే భైరవిని ఇచ్చి పెళ్లి చేస్తానని ఆమె తండ్రి (సచిన్ ఖేడ్కర్) కండిషన్ పెడతాడు. దీంతో 14 సంవత్సరాల తర్వాత విక్కీ అన్న దగ్గరకి వస్తాడు. కానీ బిజినెస్ మాన్ జీకే (తరుణ్ అరోరా) కారణంగా అన్నకి సమస్య ఉందని తెలుస్తుంది. ఈ సమస్యని విక్కీ ఎలా పరిష్కరించాడు? తమ్ముడు డాన్ అని రాజారాంకి తెలిసిందా? ఈ విషయాలన్నీ తెలియాలంటే 'రామ బాణం' చూడాల్సిందే.

విశ్లేషణ: చిన్నపుడు ఎప్పుడో ఇంటి నుంచి వెళ్లిపోయిన హీరో తిరిగి వచ్చి ఫ్యామిలీ కష్టాలు తీర్చడం అనే ఫార్ములా కథలు మనకు కొత్తేమీ కాదు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ కాలం నుంచి ఇలాంటి కథలు చూస్తూనే ఉన్నాం. కనెక్ట్ అయిన ప్రతిసారీ సక్సెస్ లు కూడా అవుతూనే ఉన్నాయి. లక్ష్యం, లౌక్యంలతో వరుసగా రెండు హిట్లు కొట్టిన గోపీచంద్, శ్రీవాస్ కాంబో కూడా హ్యాట్రిక్ సక్సెస్ కోసం ఈ ఫార్ములానే నమ్ముకుంది. కానీ ఫార్ములాతో పాటు ట్రీట్‌మెంట్ కూడా పాతదే కావడం 'రామబాణం'ని గురి తప్పేలా చేసింది. చిన్నప్పుడు ఇంట్లో గొడవ పడి హీరో పారిపోవడం, కోల్‌కతా వెళ్లి పెద్ద డాన్ అవ్వడం, వెంటనే హీరోయిన్ ఎంట్రీ... ఇలా సీన్లన్నీ వరుసగా పేర్చుకుంటూ వెళ్లిపోయారు. హీరో, హీరోయిన్ల మధ్య ప్రత్యేకమైన లవ్ ట్రాక్ పెట్టకుండా ఒక సాంగ్‌లోనే వారు ఎలా ప్రేమించుకున్నారో తేల్చేయడం పెద్ద రిలీఫ్. కామెడీ సీన్లు అస్సలు పేలలేదు. ఇంటర్వెల్ బ్యాంగ్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. గుళ్లో ఫైట్, ఆ తర్వాత విలన్‌కి వార్నింగ్... ఈ సీన్లు మంచి హై ఇస్తాయి. ఫస్టాఫ్ తర్వాత సెకండాఫ్ కూడా అంతే రొటీన్‌గా సాగుతుంది. హీరో, విలన్‌ల మధ్య క్యాట్ అంట్ మౌజ్ గేమ్ ఏమాత్రం ఇంట్రస్టింగ్‌గా ఉండదు. చాలా చప్పగా సాగుతుంది. సాంగ్స్ ప్లేస్‌మెంట్ కూడా కథ ఫ్లోని దెబ్బ తీస్తాయి. ప్రీ-క్లైమ్యాక్స్ ముందు వచ్చే ఎమోషనల్ సీన్, దాని వెంటనే వచ్చే క్లైమ్యాక్స్ యాక్షన్ ఫైట్ ఆకట్టుకుంటాయి. కానీ అప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. అయితే యాక్షన్ సీన్ల కోసం థియేటర్లకు వచ్చే గోపిచంద్ ఫ్యాన్స్ మాత్రం అస్సలు డిజప్పాయింట్ అవ్వరు. ఇక నటీనటుల విషయానికి వస్తే... గోపిచంద్‌కు ఇలాంటి పాత్రలు చేయడం అస్సలు కొత్తేమీ కాదు. తన లుక్స్ ఆకట్టుకుంటాయి. భైరవి పాత్రలో కనిపించిన డింపుల్ హయతి నటించడానికి పెద్దగా స్కోప్ లేదు. గోపిచంద్ అన్న పాత్రలో జగపతిబాబు బాగా నటించాడు. జగపతి బాబు, ఖుష్బూ పాత్రల్లో మంచి ఎమోషన్స్ పండాయి. నాజర్, తరుణ్ అరోరా విలన్ పాత్రల్లో నటించారు. మిగతా నటీనటులందరూ పాత్రల పరిధి మేర నటించారుఓవరాల్‌గా చెప్పాలంటే... గోపిచంద్, శ్రీవాస్ కాంబినేషన్‌కు హ్యాట్రిక్ మిస్ అయిందని చెప్పాలి. కేవలం యాక్షన్ సన్నివేశాలు బాగుంటే చాలు అనుకునేవారు, గోపిచంద్ హార్డ్ కోర్ ఫ్యాన్స్ మాత్రం ఒక లుక్ వేయవచ్చు.







Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950